ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739

# తెలుగోడు

EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com

సంపుటి-1 | సంచిక - 28 | సోమవారం 27 అక్టోబర్ 2025 | పేజీలు - 10 | వెల - రూ.. 5


Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +



మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...


బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715



# భయపెడుతున్న మొంథా

## అప్రమత్తంగా వుండాలని అన్ని శాఖల అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశాలు

- మంగళవారం కాకినాడవద్ద తీరం దాటనున్న మొంథా..
- కోస్తాంధ్రాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం...
- పుకార్లను నమ్మకుండా ప్రజలు అప్రమత్తంగా వుండాలి...
- సురక్షిత ప్రాంతాలకు అత్యవసరమైన సామాగ్రితో వెళ్లాలి..
- అన్ని శాఖల ఉద్యోగులూ అప్రమత్తం..
- సహాయక చర్యలకు సిద్ధంగా వుండాలని సిఎం ఆదేశాలు




ఆగ్నేయ బంగాళాఖాతంలో తీవ్రవాయుగుండంగడిచిన 6 గంటల్లో గంటకు 5కి.మీ వేగంతో కదిలిన తీవ్రవాయుగుండంమరో 12 గంటల్లో నైరుతి, పశ్చిమ-మధ్య బంగాళాఖాతంలో తుపానుగా బలపడుతుందిమంగళవారం ఉదయానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ప్రస్తుతానికి చెన్నైకి 770 కి.మీ, విశాఖపట్నంకి 820 కి.మీ, కాకినాడకి 810 కి.మీ దూరంలో కేంద్రీకృతంరేపు కాకినాడ, కోనసీమ, పశ్చిమ గోదావరి, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలుశ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖపట్నం, అల్లూరి, అనకాపల్లి, తూర్పు గోదావరి భారీ నుంచి అతిభారీ వర్షాలుఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, నంద్యాల, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలుమిగతా జిల్లాల్లో భారీ వర్షాలుఎల్లుండి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఏఎస్ఆర్, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలుకోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలుబలమైన ఈదురుగాలులు వీస్తాయి ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలి అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో అధికారులు సహాయక చర్యలకు సిద్ధంగా వుండాలని సిఎం చంద్రబాబునాయుడు తీర ప్రాంత జిల్లాల కలెక్టర్‌లకు, ఇతర శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

2లో

# సిద్ధంగా వుండాలి

- తుపాను ప్రాంతాల్లో వైసీపీ శ్రేణులు సిద్ధంగా వుండాలి..
- సహాయక చర్యలకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలి...
- తుపానుతో రాష్ట్ర ప్రజలకు ఎటువంటి ముప్పు వాటిల్లరాదు...
- అక్టోబర్ 28న చేపట్టనున్న ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు రద్దు..
- వైసీపీ శ్రేణులకు వైయస్ జగన్ ఆదేశాలు



**తాడేపల్లి, అక్టోబర్ 26 :**

ఆంధ్రప్రదేశ్ వైపు మొంథా తుపాను దూసుకువస్తోంది. తుపాను ప్రభావంతో ఏపీలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా. ఈ నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమై.. ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతోంది. మరోవైపు మొంథా తుపాను నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. మొంథా తుపాను నేపథ్యంలో తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సూచించారు. అలాగే ఏపీ ప్రభుత్వం మెడికల్ కాలేజ్‌లు ప్రైవేటీకరణ ( మిగతా 2లో )

# ప్రాణనష్టం జరగకూడదు

**తుపానులో ప్రాణనష్టం జరగకుండా పనిచేయాలి**
**అధికారులందరూ అందుబాటులో వుండాలి..**
**జిల్లా ప్రత్యేక అధికారి చక్రధర్‌బాబు..**





**శ్రీకాకుళం, అక్టోబర్ 26 :**

ప్రాణ నష్టం సున్నా లక్ష్యంగా పనిచేయాలని, అత్యవసర పరిస్థితుల్లో 'గోల్డెన్ అవర్'ను ఏ అధికారి వృథా చేయకుండా, మెరుగైన సేవలు అందించడానికి ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉండాలని జిల్లా ప్రత్యేక అధికారి కె.వి.ఎన్. చక్రధర బాబు ఆదేశించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన 'మెంత' తీవ్ర తుఫాను ఈనెల 28వ తేదీన ( మిగతా 2లో )

# ఉగ్రవాదిగా పాక్ ప్రకటన

- సల్మాన్‌ఖాన్ వ్యాఖ్యలపై పాక్ తీవ్ర ఆగ్రహం..
- పాకిస్తాన్, బెలుచిస్తాన్‌ను వేరువేరుగా మాట్లడటంపై జీర్ణించుకోలేని పాక్..
- నటుడు సల్మాన్‌ఖాన్‌ను ఉగ్రవాదిగా ప్రకటన




**ముంబాయ్, అక్టోబర్ 26 :**

బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్ ఖాన్ చేసిన వ్యాఖ్యలపై పాకిస్థాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అతడిని ఏకంగా ఉగ్రవాదుల జాబితాలో చేర్చింది. సల్మాన్‌ను పాక్ ప్రభుత్వం ఉగ్రవాదిగా ప్రకటిస్తూ అధికారిక నోటిఫికేషన్ జారీ చేసింది. ఇటీవల సౌదీ అరేబియాలో జరిగిన 'జాయ్ ఫోరమ్ 2025' కార్యక్రమంలో సల్మాన్ ఖాన్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ఆ కార్యక్రమంలో పాకిస్థాన్‌ను, బలూచిస్థాన్‌ను సల్మాన్ వేరు చేసి మాట్లాడడమే ఆ దేశ ఆగ్రహానికి కారణం గా మారింది. ఆ కార్యక్రమంలో పాల్గొన్న సల్మాన్ మాట్లాడుతూ.. 'సౌదీ అరేబియాలో హిందీ సినిమాలు సూపర్‌హిట్ అవుతున్నాయి. తమిళం, తెలుగు, మలయాళం సినిమాలు ( మిగతా 2లో )

# వామ్మో ఫేక్ యూనివర్సిటీలు

- విద్యార్థులను మోసం చేస్తున్న ఫేక్ యూనివర్సిటీలు..
- దేశ వ్యాప్తంగా 22 నకిలీ యూనివర్సిటీల గుర్తింపు..
- ఆంధ్రప్రదేశ్‌లోనూ నకిలీ యూనివర్సిటీలు...
- నకిలీల జాబితాను ప్రకటించిన యూజీసి...





**న్యూఢిల్లీ, అక్టోబర్ 26 :**

విద్యార్థులకు అలర్ట్! దేశవ్యాప్తంగా కొన్ని నకిలీ విశ్వవిద్యాలయాలు విద్యార్థులను మోసం చేస్తున్నాయి. ప్రస్తుతం ఎలాంటి గుర్తింపు లేని 22 యూనివర్సిటీలను.. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ గుర్తించింది. ఇవి ముఖ్యంగా ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌తో పాటు ఆంధ్రప్రదేశ్‌లోనూ ఉన్నాయని యూజీసీ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఈ ఫేక్ విద్యా సంస్థలు గుర్తింపు లేని డిగ్రీలను అందించి.. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుకుంటున్నాయి. కాలేజీ, యూనివర్సిటీలో చేరే ముందు విద్యార్థులు.. ఒకసారి చెక్ చేసుకోవాలి ( మిగతా 2లో )

# ప్రభుత్వహత్యలే

**బస్సు ప్రమాదం కాదు.. ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే**
**ఈఘటనలో చంద్రబాబే మొదటి ముద్దాయి..**
**రాష్ట్రంలో ఎనీటైం మద్యం.. రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి**



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 26 :**

బెంగుళూరు- హైదరాబాద్ జాతీయరహదారిపై జరిగిన బస్సు దహనం ఘటన ప్రమాదం కాదని ఇదిముమ్మాటికీ ప్రభుత్వ హత్యలేనని వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి (మిగతా 2లో)

# నేరస్తుల పాలిట సింహస్వప్నం

- నేరస్తులు, రౌడీషీటర్లపై నిరంతర నిఘా
- ప్రముఖ పట్టణాల్లో నిరంతరం సోదాలు
- నెంబర్‌ప్లేట్లు, రికార్డులు లేని వాహనాల సీజులు.. చట్టపరమైన చర్యలు..
- పాత నేరస్తులకు కౌన్సిలింగ్‌లు..
- డ్రోన్, బాడీ వార్న్ కెమెరాలతో నిఘా కట్టుదిట్టం...
- జిల్లాలోని పోలీసులందరూ అలర్ట్ ..
- నేరాలు తగ్గించడమే లక్ష్యమంటున్న పోలీస్ బాస్...
- జిల్లా ప్రజలతో ప్రశంసలందుకుంటున్న శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్...



**పుట్టపర్తి, అక్టోబర్ 26 :**

నేరస్తుల పాలిట సింహస్వప్నంలా వ్యవహరిస్తూ పోలీస్ వ్యవస్థపై నమ్మకం కలిగిస్తున్నారు శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్. సతీష్‌కుమార్. నిరంతరం జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో నేరస్తుల చిట్టాను తెరుస్తూ నేరం చేయాలంటే భయపడే విధంగా వ్యవహరిస్తున్నారు పోలీస్ బాస్. తాను నిరంతరం శ్రమిస్తూ, పోలీస్ సిబ్బంది కూడా తనలాగే పనిచేసే విధంగా వ్యవహరించాలని చెప్తూ జిల్లాలో నేరాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతూ తనదైన శైలిలో వ్యవహరిస్తున్నారు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్. పోలీస్ బాస్ అంటే కేవలం తన కార్యాలయంలో కుర్చీకి, ఇతర సమావేశాలకు మాత్రమే పరిమితం కాకుండా జిల్లా వ్యాప్తంగా తాను స్వయంగా పాల్గొంటూ పర్యవేక్షణ నిర్వహించడంపై జిల్లా ప్రజలతో (మిగతా 2లో)

# స్వస్థలాలకు మృతదేహాలు

**మీడియా సమావేశంలో ఎస్పీ విక్రాంత్ పటేల్**



**ఆదోని, అక్టోబర్ 26 :**

కర్నూలు సమీపంలోనే చిన్న టేకూరు గ్రామం వద్ద అగ్ని ప్రమాదానికి బస్సులో మృతి చెందిన 19 మంది మృత దేహాలను గుర్తించినట్లు ఎస్పీ విక్రాంత్ పటేల్ పేర్కొన్నారు. డిఎన్ఏ నివేదిక వచ్చిన వెంటనే కలెక్టర్ సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్ ప్రభుత్వ ఆసుపత్రి వద్దనే ఉండి స్వయంగా వారు పర్యవేక్షించారు.మృతదేహాలకు సంబంధించిన బంధువుల యొక్క డిఎన్ఏలు పరిశీలన చేసి వచ్చిన అనంతరం డిఎన్ఏ ద్వారా మృతదేహాలను గుర్తించి వారి బంధువులకు అందించామని అన్నారు. (మిగతా 2లో)

# భయపెడుతున్న మొంథా తుపాను

**అమరావతి, అక్టోబర్ 26 :**


ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మొంథా తుపాను భయపెడుతోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమై సన్నాహక చర్యలు చేపట్టింది. అన్ని శాఖల అధికారులను కూడా అప్రమత్తం చేసింది. మరోవైపు ఆగ్నేయ బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం కేంద్రీకృతమైనట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. గడిచిన 6 గంటల్లో గంటకు 6 కి.మీ వేగంతో వాయుగుండం కదులుతోందని వెల్లడించింది. రాబోయే 24 గంటల్లో ఈ వాయుగుండం తుపానుగా బలపడే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో వెల్లడించారు. ఆదివారం మధ్యాహ్నం సమయానికి ఈ వాయుగుండం పోర్ట్ బ్లెయిర్‌కి 620 కి.మీ, చెన్నైకి 780 కి.మీ, విశాఖపట్నానికి 830 కి.మీ, కాకినాడకు 830 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైనట్లు తెలిపారు. తుపాను మంగళవారం రాత్రికి కాకినాడ సమీపంలో తీరాన్ని దాటే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. తుపాను ప్రభావంతో సోమ, మంగళవారాల్లో కోస్తాంధ్రలో భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. తుపాను తీరం దాటేటప్పుడు బలమైన ఈదురుగాలులు వీస్తాయని.. భారీ వర్షాలు, గాలుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. మరోవైపు తుపాను సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే దానిపైనా ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ప్రజలకు కీలక సూచనలు చేసింది...................................

**తుపాను సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు..**

పుకార్లను నమ్మకూడదు, భయపడకూడదు, ప్రశాంతంగా ఉండాలి. అత్యవసర కమ్యూనికేషన్ కోసం మొబైల్ ఫోన్లను ఛార్జింగ్ చేసుకుంటూ ఉండాలి. వాతావరణ హెచ్చరికలు కోసం మెసేజ్‌లను గమనిస్తూ ఉండాలి. తుపాను సమయంలో అవసరమైన వస్తువులతో "అత్యవసర వస్తు సామగ్రిని" సిద్ధం చేసుకోవాలి. ప్రభుత్వ అధికారులు సూచించిన వెంటనే సురక్షితమైన ప్రదేశాలకు వెళ్లాలి. విద్యార్హతలకు సంబంధించిన ధ్రువపత్రాలు, ఇతర విలువైన డాక్యుమెంట్లను వాటర్ ప్రూఫ్ కవర్లలో భద్రపరచుకోవాలి. భారీ వర్షాలు, ఉరుములు, మెరుపుల సమయంలో ఎలక్ట్రికల్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయాలి. ఎలక్ట్రికల్ పరికరాలు, గ్యాస్ కనెక్షలను తీసివేయాలి. తలుపులు, కిటికీలు మూసి ఉంచాలి. ఒకవేళ ఇల్లు సురక్షితం కాదనుకుంటే, తుపాను ప్రారంభం కాకముందే సురక్షితమైన ప్రదేశాలకు చేరుకోవాలి. పాత భవనాలు, చెట్లు, విద్యుత్ వైర్లు స్తంభాల కింద నిలబడకూడదు. పశువులు, పెంపుడు జంతువులకు కట్టిన తాళ్లను విప్పి, వాటికి వదిలివేయాలి. అలాగే మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్ళకూడదు. అత్యవసర సహాయం కోసం 112, 1070, 1800 425 0101 నంబర్లకు ఫోన్ చేయాలని అధికారులు సూచించారు..............................

**అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు...**

మొంథా తుపాన్ ప్రభావం ఆంధ్రప్రదేశ్ పై ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. మంత్రులు, కలెక్టర్లు, ఎస్పీలతోపాటు ఉన్నతాధికారులందరూ అన్ని శాఖల సమన్వయంతో పనిచేసేలా సన్నద్ధం చేశామని చెప్పారు. జిల్లాలకు అవసరమైన నిధులు అందుబాటులో ఉంచి.. ప్రత్యేక అధికారులను నియమించామని వివరించారు. విద్యుత్, తాగు నీరు, రవాణా సేవలకు ఎటువంటి అంత రాయం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. అలాగే వర్షం తీవ్రత, తుపాన్ ప్రభావానికి సంబంధించిన సమాచారాన్ని నేరుగా ప్రజలకు పంపడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. అధికార యంత్రాంగానికి, ప్రభుత్వానికి సహకరించాలని ఈ సందర్భంగా ప్రజలకు సీఎం చంద్రబాబు సూచించారు. తుపాన్ ప్రభావిత ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి.. అక్కడ అవసరమైన అన్ని




సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించామన్నారు. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా సీఎం చంద్రబాబు మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఇక అక్టోబర్ 30వ తేదీ వరకు ప్రభుత్వ ఉద్యోగులు సెలవులను రద్దు చేసింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేశారు. తుపాన్ కారణంగా ఎవరికి ఎటువంటి సమస్య ఎదురైనా.. సహాయం కోసం కంట్రోల్ రూమ్‌లను సంప్రదించాలని ప్రజలకు ప్రభుత్వం సూచించింది. మూడు రోజుల వరకు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని తీర ప్రాంత ప్రజలను ఉన్నతాధికారులు విజ్ఞప్తి చేశారు.

# వామ్మో ..ఫేక్ యూనివర్సిటీలు... 22 నకిలీ యూనివర్సిటీలు

(మొదటి పేజి (తరువాయి)

దేశంలో కొన్ని గుర్తింపు లేని ఫేక్ యూనివర్సిటీలు విద్యార్థులను మోసం చేస్తున్నాయి. విద్యార్థులను బురిడి కొట్టించి డబ్బులు దండుకుంటున్నాయి. విద్యా శాఖ అధికారుల దాడుల్లో ఇవి బయట పడుతున్నా.. మళ్లీ పుట్టగొడుగుల్లా పుటుకొస్తున్నాయి. నకిలీ యూనివర్సిటీల్లో చదివిన విద్యార్థులు.. మోసానికి గురవుతున్నారు. తాజాగా ఢిల్లీ కోట్లా ముబారక్‌పుర్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ ఇంజినీరింగ్ సంస్థ విషయంలో కూడా ఇలాగే జరిగింది. ఈ కాలేజీని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నకిలీదని గుర్తించింది. అనుమతులు లేని డిగ్రీ కోర్సులను నిర్వహిస్తోందని పేర్కొంది. ఈ విద్యా సంస్థ జారీ చేసే డిగ్రీలకు ఎలాంటి విలువ లేదని యూజీసీ చెప్పడం గమనార్హం. ఈ యూవనివర్సిటీని.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలకు సంబంధించి ఏ చట్టం కింద ప్రారంభించలేదని తెలిపింది. ఇలాగే దేశ వ్యాప్తంగా 22 నకిలీ యూనివర్సిటీలు ఉన్నాయని వెల్లడించింది...................................

ఫేక్ యూనివర్సిటీల లిస్ట్ ఇదే.. యూజీసీ గణాంకాలు ప్రకారం దేశవ్యాప్తంగా 22 గుర్తింపులేని యూనివర్సిటీలను నిర్వహిస్తున్నారని స్పష్టమైంది. ఇందులో 9 ఢిల్లీలో ఉన్నాయి. 5 ఉత్తర్‌ప్రదేశ్‌లో ఉండగా.. మిగిలినవి కేరళ, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరిల్లో ఉన్నట్లు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ వెల్లడించింది. యూజీసీ వెల్లడించిన ఫేక్ యూనివర్సిటీల జాబితా.........................

నిజమైన వాటిలా పేర్లు.........................

విద్యార్థులకు అనుమానం రాకుండా.. యూనివర్సిటీల పేర్లు పెడుతున్నారు. ఇప్పటికే ఉన్న ప్రముఖ విశ్వవిద్యాలయాలను పోలిన పేర్లను పెడుతున్నారు. నేషనల్, టెక్నాలజీ, మేనేజ్‌మెంట్, ఇన్‌స్టిట్యూట్ వంటి పదాలను యూనివర్సిటీ పేర్లలో ఉపయోగిస్తున్నారు.

ఇక ఉత్తర్‌ప్రదేశ్‌లో సంప్రదాయబద్ధమైన విద్యాపథ్, పరిషద్, ఓపెన్ యూనివర్సిటీ వంటి పదాలను వాడుతున్నారు. అంతేకాకుండా విద్యార్థులను ఆకర్షించడానికి బ్రోకర్ నెట్‌వర్క్‌లు నడిపిస్తున్నారు. గతంలో కూడా యూజీసీ 21 ఫేక్ యూనివర్సిటీల జాబితా వెల్లడించింది...................................

మీ కాలేజీ ఉందో లేదో చెక్ చేసుకోండి.. ఫేక్ కాలేజీలు విచ్చలవిడిగా పెరుగుతున్నందున.. విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలి. కాలేజీల ఫీజులు, సౌకర్యాలతో పాటు.. అది గుర్తింపు పొందిన విద్యా సంస్థేనా అని చెక్ చేసుకోవాలి. లేదంటే డిగ్రీలు చెల్లకుండా పోతాయి. విద్యార్థులు ఏదైనా విద్యా సంస్థలో చేరే ముందు.. దాని పేరు సెక్షన్ 2(ఎఫ్) లేదా 3 కింద యూజీసీ గుర్తించిన జాబితాలో ఉందో లేదో సరి చూసుకోవాలి. అంతేకాకుండా.. యూనివర్సిటీలు, కాలేజీలు అందించే కోర్సులకు.. ఏఐసీటీఈ, పీసీఐ, ఎన్ఎంసీ వంటి కౌన్సిళ్ల నంచి అనుమతి ఉందో లేదో చెక్ చేసుకోవాలి. ఇలాంటి అనుమతులేవీ లేకుంటే.. అది కచ్చితంగా ఫేక్ కాలేజీ , యూనివర్సిటీ అని గుర్తించాలి.

# నేరస్తుల పాలిట సింహస్వప్నం.. ఎస్పీ సతీష్‌కుమార్

(మొదటి పేజి (తరువాయి)


ప్రశంసలందుకుంటున్నారు. పోలీస్ స్టేషన్ల తనిఖీలు, జిల్లాలోని నేరాలు అధికంగా వున్న ప్రాంతాల్లో వందల మంది సిబ్బందితో గస్తీలు, కార్డెన్ సర్చులు, పాత నేరస్తులకు కౌన్సిలింగ్‌లు, నేరాలవైపు చూడని పాతనేరస్తుల మంచి జీవనం కొనసాగించాలని సూచనలూ, ప్రతి సోమవారం జిల్లా కార్యాలయంలో ప్రజాదర్బార్ లాంటి కార్యక్రమాల్లో నిరంతరం బిజీబిజీ విధులు నిర్వహిస్తున్నారు. ఆయన బదిలీపై వచ్చిన కొద్ది రోజులకే శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను కొనసాగించడంతో పాటు పుట్టపర్తి పట్టణమంతా కవర్ అయ్యేవిధంగా ప్రత్యేక సీసీ కెమెరాల ఏర్పాటులో చొరవచూపారు. ధర్మవరం లాంటి పట్టణంలో నేరస్తులు, రౌడీ షీటర్ల ఇళ్లకు స్వయంగా వెళ్లి తనిఖీలు నిర్వహించడంతో పాటు వారికి కౌన్సిలింగ్‌లూ నిర్వహించారు. అదేవిధంగా ఆదివారం హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని గొడ్డాం కాలనీలో 120మంది సిబ్బందితో కార్డెన్ సర్చులు నిర్వహించారు. పేకాట, గంజాయి, నకిలీ మద్యం లాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారి ఇళ్లకు వెళ్లి కౌన్సిలింగ్ ఇచ్చారు. రాత్రి సమయాల్లో మత్తుపదార్థాలు సేవించి గొడవలు చేసేవారిపై కచ్చితంగా రౌడీషీట్‌లు ఓపెన్ చేస్తామంటూ వార్నింగ్‌లిచ్చారు. నెంబర్ ప్లేట్లు, రికార్డులు లేని 77 ద్విచక్రవాహనాలు, 7ఆటోలను సీజ్‌చేశారు. అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్‌లపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. పోలీసు విధులకు విఘాతం కలిగే అన్ని ప్రాంతాల్లో సోదాలు కచ్చితంగా కొనసాగుతాయన్నారు. పాత నేరస్తులు, రౌడీ షీట్‌లు సత్ప్రవర్తనతో వ్యవహరిస్తే వారికి పోలీస్ కూడా సహకరిస్తుందని సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్సైలు, సీఐలు, డీఎస్పీలు, కానిస్టేబుళ్లు ఎస్పీ వెంట వున్నారు.



# ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలి

**ఏలూరు, అక్టోబర్ 26 :**

మొంథా తుఫాన్ కారణంగా ఏలూరు జిల్లాలో ఎలాంటి ఆస్థి, ప్రాణ నష్టాలు కలగకుండా జిల్లా యంత్రాంగం పటిష్టమైన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ లను ఆదేశించారు. మొంథా తుఫాన్ పరిస్థితిపై జిల్లాలో పరిస్థితిని, జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న ముందస్తు చర్యలను ఆదివారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ లను మంత్రి పార్థసారధి టెలిఫోన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన మొంథా తుఫాన్ తీరం దాటే అవకాశం ఉన్నందున, రాబోయే 3 రోజులపాటు జిల్లాలోని పలు ప్రాంతాలలో తీవ్రమైన గాలులు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ఎలాంటి విపత్తునైనా ఎదుర్కోవడానికి అధికారులు సంసిద్ధంగా ఉండాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ముంపు ప్రమాదం ఉన్న ప్రాంతాలలోని వయో వృద్దులు, గర్భిణీలు, విభిన్న ప్రతిభావంతులు, చిన్నపిల్లలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. తీవ్రమైన గాలులు, భారీ వర్షాలకు హోర్డింగ్లు, స్థంబాలు వంటివి నెలకొరిగే అవకాశం ఉన్నందున భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. త్రాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ సమస్యలు గుర్తించి తక్షణమే పరిష్కరించాలన్నారు. అవసరమైన ప్రాంతాలలో సహాయ చర్యలు కేంద్రాలు పక్కాగా ఏర్పాటు చేయాలని, జిల్లా, మండల అధికారులు సమన్వాయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ,రెవెన్యూ, పోలీసు, విద్యుత్, మెడికల్, అగ్రికల్చర్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్%ఒ%బి, అధికారులందరూ అప్రమత్తతో ఉండి సమన్వయంతో పని చేసి నివారణ చర్యలు నిర్వహించాలన్నారు. భారీ వర్షాల కారణంగా వాగులు, కల్వర్టులు, కాజ్ వే ల వద్ద వరద నీటి ఉధృతి కారణంగా ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా, మండల స్థాయిలలో




కంట్రోల్ రూమ్ లు ఏర్పాటుచేసి, పరిస్థితిని ఎప్పటికప్పడు సమీక్షించుకుంటూ తగు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, , త్రాగునీరు సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నూజివీడు నియోజకవర్గంలో ఉద్యాన వనాలు, ఆపరాలు, కూరగాయలు, వరి. తదితర పంట నష్టము కలుగకుండా నివారణ చర్యలు చేపట్టాలని, జిల్లాలో ఎంత మేర నష్టం వాటిల్లిందో పూర్తి వివరాలతో కూడిన నివేదిక సమర్పించాలన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయలన్నారు. వర్షాల కారణంగా చెట్లు కూలి రవాణా సౌకర్యాలకు అంతరాయం కలగకుండా తక్షణమే చెట్లు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొంటానికి అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. తుఫాన్ తీరం దాటే సమయంలో తీవ్రమైన గాలులు, భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆ సమయంలో ప్రజలను సాధ్యమైనంత మేర ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని, బయట ప్రదేశాలలు, చెట్లు కింద నిలబడ వద్దని, నదులు, చెరువులవద్ద ఉండవద్దని మంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనుక్షణం ప్రజలను అప్రమత్తం చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి పార్థసారధి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా తుఫాన్ పరిస్థితిని ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ లు మంత్రి పార్థసారథికి వివరించారు.

# సిద్ధంగా వుండాలి

(మొదటి పేజి (తరువాయి)

ను నిరసిస్తూ తలపెట్టిన ర్యాలీలను నవంబర్ 4 వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు వైసీపీ ప్రకటించింది. మొంథా తుపాను నేపథ్యంలో తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు అండగా ఉండాలని వైఎస్ జగన్ సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు, సహాయ, పునరావాస చర్యల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# ఉగ్రవాదిగా పాక్ ప్రకటన

(మొదటి పేజి (తరువాయి)

కూడా మంచి ఆదరణ పొందుతున్నాయి. ఇక్కడ పాకిస్థాన్ నుంచి, ఆఫ్ఘనిస్థాన్ నుంచి, బలూచిస్థాన్ నుంచి కూడా వచ్చిన వారు చాలా మంది ఉన్నారు' అని సల్మాన్ అన్నాడు. పాకిస్థాన్, బలూచిస్థాన్‌లను వేర్వేరుగా ప్రస్తావించడంతో పాక్ ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. సల్మాన్ వ్యాఖ్యలను దేశ వ్యతిరేక చర్యగా పరిగణించిన పాక్ ప్రభుత్వం అతడు ఒక ఉగ్రవాది అని ముద్ర వేసింది. పాకిస్థాన్ ఉగ్రవాద నిరోధక చట్టం, 1997లోని 4వ షెడ్యూల్ కింద సల్మాన్ పేరును చేర్చింది . ఉగ్రవాదులతో సంబంధాలున్నట్లు అనుమానించే వ్యక్తులు ఉండే బ్లాక్‌లిస్ట్‌లో సల్మాన్ పేరును చేర్చింది. ఇలా బ్లాక్‌లిస్ట్‌లో ఉన్న వ్యక్తుల కదలికలపై పాక్ చట్టాల ప్రకారం నిఘా పెడతారు. వారిపై ఆంక్షలు విధిస్తారు. అవసరమైతే చట్టరీత్యా చర్యలు తీసుకుంటారు. అయితే సల్మాన్ వ్యాఖ్యలు బలూచిస్థాన్ వేర్పాటువాద నేతల్లో మాత్రం ఆనందాన్ని కలిగించాయి. బలూచిస్థాన్ స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న ప్రముఖ న్యాయవాది మీర్ యార్ బలూచ్.. సల్మాన్ చేసిన వ్యాఖ్యలు ఆరు కోట్ల ప్రజలకు ఆనందాన్ని కలిగించాయన్నారు.

# ప్రాణనష్టం జరగకూడదు

(మొదటి పేజి (తరువాయి)

తీరం దాటనున్న నేపథ్యంలో ఆయన ఆదివారం రాత్రి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి లతో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. కోస్టల్ జిల్లాలు హై అలర్ట్‌లో ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో, తిత్లీ తుఫాను అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుని, జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సన్నద్ధమవ్వాలని చక్రధర బాబు స్పష్టం చేశారు. ప్రమాదకర ప్రాంతాల నుంచి తక్షణమే తరలింపు: తుఫానును ఎదుర్కోవడంలో నిర్లక్ష్యం పనికిరాదని, ప్రమాదకర ప్రాంతాలు గుర్తించి, సురక్షితం కాని ఇళ్లలోని ప్రజలను తక్షణమే పునరావాస కేంద్రాలకు తరలించాలని ప్రత్యేక అధికారి సూచించారు. గర్భిణీ స్త్రీలు, తీవ్రమైన వ్యాధులతో ఇబ్బంది పడుతున్న వారికి పోషకాహార మద్దతు ఇచ్చి, వారి భద్రతకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. రెవెన్యూ, పోలీస్, ఫైర్ సిబ్బంది దేనికైనా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ సిబ్బంది కూలిన చెట్లను తొలగించడానికి ట్రీ కట్టర్‌లు డీజిల్ నిల్వలు సిద్ధం చేసుకుని, తక్షణ స్పందనకు సిద్ధంగా ఉండాలని ఆయన ఆదేశించారు. మానవ పశు ప్రాణనష్టం ఏదీ జరగకూడదని ఆయన లక్ష్యాన్ని నిర్దేశించారు. సహాయ సన్నద్ధత, పారిశుద్ధ్యంపై దృష్టి: సహాయక చర్యల కోసం రేషన్ దుకాణాలకు పీడీఎస్ బియ్యాన్ని వీలైనంత త్వరగా పంపాలని చక్రధర బాబు ఆదేశించారు. ప్రత్యేక శిబిరాలలో వంట, పాలు ఇతర అవసరాలు సిద్ధం చేయాలని సూచించారు. రైతులు పొలాల్లో నీరు నిలవకుండా చూసుకుని, పంట నష్టం తగ్గించాలి అన్నారు. అత్యవసర మందులు సిద్ధం చేసుకోవాలని, వర్షాల తర్వాత పారిశుద్ధ్యం సవాలుగా మారుతుందని, వ్యాధులు ప్రబలకుండా చూడటానికి సిబ్బందిని సంసిద్ధం చేయాలని ఆయన కోరారు. మత్స్యకారుల వలలు బోట్లు, చేనేత మగ్గాలు వంటి ఆస్తులకు నష్టం జరగకుండా అధికారులు దృష్టి సారించాలి అన్నారు. 24/7 కంట్రోల్ రూమ్ పని చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు చేసిన ఏర్పాట్లపై జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ జిల్లా ఎస్పీలు ఆయనకు వివరణ ఇచ్చారు. రాబోయే మూడు రోజులు ఎటువంటి నిర్లక్ష్యానికి తావులేకుండా, సెల్ ఫోన్ ఆపరేటర్లు విద్యుత్ సరఫరా వ్యవస్థ సహా అన్ని కీలక వ్యవస్థలు అప్రమత్తంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని, అధికారుల సూచనలను తప్పక పాటించాలని చక్రధరబాబు కోరారు.

# ప్రభుత్వ హత్యలే..

(మొదటి పేజి (తరువాయి)

రాచమల్లు శివప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. దొరసానిపల్లిలోని ఆయన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇరవై నిండుప్రాణాలు గాల్లో కలిసిపోయాయన్నారు. ఈ ఘటనలో సీఎం చంద్రబాబే ప్రథమ ముద్దాయని రాచమల్లు స్పష్టం చేశారు. ఇవి ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలేనని ఆరోపించారు. బెంగుళూరు హైదరాబాద్ జాతీయ రహదారిపై బస్సు దహనం ఘటన దురదృష్టవశాత్తూ జరిగిన ప్రమాదం కాదు.. ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యం, స్వార్థంతో జరిగిన హత్యలివి అని ఉద్ఘాటించారు. ఈ హత్యల్లో మొదటి ముద్దాయి ముఖ్యమంత్రి చంద్రబాబే అయితే, ఎక్సైజ్ శాఖ మంత్రి రెండో ముద్దాయి, జాతీయ రహదారిపై మద్యం అమ్ముతున్న బెల్టుషాపు నిర్వాహకుడు మూడో ముద్దాయి, బెల్టుషాపు లేకుండా చేయాల్సిన ఎక్సైజ్ అధికారి నాలుగో ముద్దాయి కాగా ఐదో ముద్దాయి రవాణాశాఖ అధికారులు, ఆరో ముద్దాయి బస్సు ఓనరు, ఏడో ముద్దాయి డ్రైవరు, ఎనిమిదో ముద్దాయి బైక్ డ్రైవర్ వీరందరూ కలిసి వీరి ఉసురు పోసుకున్నారన్నారని తెలిపారు. జాతీయ రహదారిమీద తిరగడానికి కావాల్సిన ఫిట్ నెస్ సహా ఏ అనుమతలూ లేకుండానే ఆ బస్సు తిరుగుతోంది. అధికారుల ఉదాసీనతకు నిదర్శనం ఇది అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో ఏటీఎం అంటే ఎనీటైం మద్యం లా పరిస్థితి ఏర్పడిందని ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు.

# స్వస్థలాలకు మృతదేహాలు

(మొదటి పేజి (తరువాయి)

కర్నూలు వేమూరి కావేరీ బస్సు ప్రమాద ఘటనలో 19వ మృతదేహం ఎవరిదనే సస్పెన్స్ వీడింది. శుక్రవారం తెల్లవారుజామున కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద వేమూరి కావేరీ ట్రావెల్స్ బస్సు ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో 19 మంది చనిపోయారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నారు. అయితే మృతుల్లో 18 మందిని గుర్తించిన అధికారులకు .. ఓ మృతదేహం ఎవరిదనే వివరాలు మాత్రం తెలియరాలేదు. రిజర్వేషన్ ఆధారంగా మిగిలినవారి వివరాలు తెలుసుకున్న పోలీసులు.. సదరు వ్యక్తి రిజర్వేషన్ చేయకుండా బస్సు ఎక్కటంతో వివరాలు తెలుసుకోవటం కష్టంగా మారింది. ఈ క్రమంలోనే తాజాగా ఆ మృతదేహం ఎవరిదనే సస్పెన్స్‌కు తెరపడింది. ఆ 19వ మృతదేహం చిత్తూరు జిల్లాకు చెందిన త్రిమూర్తి అనే వ్యక్తిదిగా పోలీసులు గుర్తించారు. డీఎన్ఏ టెస్టు ద్వారా ఈ విషయాన్ని గుర్తించారు. చిత్తూరుకు చెందిన త్రిమూర్తి హైదరాబాద్ వచ్చారని.. అయితే రిజర్వేషన్ లేకుండానే ఆయన ఆరంఘర్ సర్కిల్ వద్ద వేమూరి కావేరీ ట్రావెల్స్ బస్సు ఎక్కినట్లు తెలిసింది. అయితే హైదరాబాద్ వెళ్లిన త్రిమూర్తి.. ఇంటికి తిరిగి చేరుకోకపోవటంతో ఆయన కుటుంబ సభ్యులు.. ఫోన్ ద్వారా సంప్రదించే ప్రయత్నం చేశారు. అయితే ఎలాంటి ఫలితం లేకపోయింది. త్రిమూర్తి అందుబాటులోకి రాలేదు. దీంతో అనుమానం వచ్చిన త్రిమూర్తి కుటుంబ సభ్యులు కర్నూలుకు చేరుకున్నారు. బస్సు ప్రమాదం నేపథ్యంలో త్రిమూర్తి అందుబాటులోకి రావటం లేదంటూ పోలీసులను సంప్రదించారు. ఈ నేపథ్యంలో గుర్తు తెలియని మృతదేహానికి డీఎన్ఏ పరీక్షలు నిర్వహించిన అధికారులు.. ఆ మృతదేహం త్రిమూర్తిదేనని గుర్తించారు. దీంతో మృతదేహాల గుర్తింపు ప్రక్రియ పూర్తి అయ్యింది.

# అన్నదాతకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న మొంథా

## తుపాను కారణంగా వేలాది ఎకరాల్లో పంటలు నాశనమయ్యే అవకాశం

**శ్రీకాకుళం అక్టోబర్ 26 :**

అన్నదాతకు మొంథా తుపాను కారణంగా జరిగే అపార నష్టం భయంపట్టుకుంది. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో చేతికొచ్చి న పంట ఎక్కడ తుపాను బారిన పడుతుందోననే ఆందోళన కలవరపెడుతోంది. ముంచుకొస్తున్న మొంథా నుంచి పంటలను ఎలా కాపాడుకోవాలో తెలియక రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికే కోతలు ప్రారంభమైన జిల్లాల్లో కనీస మద్దతు ధర లేక, పంటను అమ్ముకునే దారిలేక తీవ్రంగా నష్టపోతున్న రైతులు.. సకాలంలో కొనుగోలు కేంద్రాలు తెరిచి ఉంటే ఈ తిప్పలు ఉండేవి కావని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పత్తి, మొక్కజొన్న రైతు దిగాలుపత్తి రైతు పరిస్థితి మరీ ఘోరంగా ఉంది. ఖరీఫ్లో వరి తర్వాత కాస్త ఆశాజనకంగా సాగైన పంట పత్తి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 11 లక్షల ఎకరాల్లో సాగైతే ఒక్క కర్నూలు జిల్లాల్లోనే 5.55 లక్షల ఎకరాల్లో సాగైంది. ఇప్పటికే అధిక వర్షాల కారణంగా ఆగస్టు రెండో వారంలో పూత, పింద రాలిపోగా, సెప్టెంబర్ నాలుగో వారంలో వర్షాలకు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయారు. కనీస మద్దతు ధర రూ.8,110 కాగా మార్కెట్లో రూ.4వేల నుంచి రూ.6వేల మధ్య కొనుగోలు చేస్తున్నారు. సాధారణంగా ఏటా అక్టోబర్ 1న సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేయాలి. కానీ ఈ ఏడాది నాలుగో వారం వచ్చి నా కూటమి ప్రభుత్వానికి కొనుగోలు కేంద్రాల ఊసేలేదు. దీంతో కొతకొచ్చి న పంటను తేమ శాతంతో కొర్రీలు వేయడంతో అయినకాడికి తెగనమ్ము కోవాల్సిన దుస్థితి ఏర్పడింది. తాజాగా కురుస్తున్న వర్షాలకు పూతకొచ్చి న పత్తి కాయలు కుళ్లిపోతున్నాయి. అధికారికంగానే 50 వేల ఎకరాల్లో పంట పూర్తిగా దెబ్బతింది. మొంథా తుపాను కూడా జతకలిస్తే పత్తి రైతుల ఆశలు పూర్తిగా గల్లంతైనట్లే. ఇక పత్తి తర్వాత చెప్పుకోతగ్గ స్థాయిలో మొక్కజొన్న 4 లక్షల ఎకరాల్లో సాగైంది. అధిక వర్షాల వల్ల 40 క్వింటాళ్లు రావాల్సిన దిగుబడి కాస్త 15–20 క్వింటాళ్లకు పరిమితమైంది. మరో వైపు కనీస మద్దతు ధర రూ.2,400 కాగా, ప్రస్తుతం దళారీలు రూ.1,600 నుంచి రూ.1,700 మధ్య కొంటున్నారు. ఫలితంగా ఎకరాకు రూ.17,500 వరకు రైతులు నష్టపోవాల్సి వస్తోంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఇప్పటికే 12 వేల ఎకరాలకు పైగా పంట దెబ్బతింది. ఇదే అదనుతో పంట రంగు మారినట్టుగా, తేమ శాతం ఎక్కువగా ఉందనే సాకుతో ధర తగ్గించేస్తున్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మొత్తుకుంటున్నా కూటమి ప్రభుత్వం పట్టనట్టుగా ఉంది. పత్తి, మొక్కజొన్నతో పాటు ధాన్యం కొనుగోలు కేంద్రాలు తక్షణమే ఏర్పాటు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



# సేవా దృక్పథంతో ముందుకెళ్లాలి

## డాక్టర్ తిరుపతినాయుడు ..

**పామిడి, అక్టోబర్ 26:**
ప్రతిఒక్కరూ సేవా దృక్పదంతో ముందుకెళ్లాల్సిన అవసరం ఎంతైనావుందని ఆయూష్ సీనియర్ వైద్యాధికారి, లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ తిరుపతినాయుడు పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ భావసార క్షత్రీయ కళ్యాణ మండపంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనంతపురం ప్రఖ్యాత్ దంత వైద్యశాల సౌజన్యంతో ఆదివారం ఉచిత దంత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాభావంతో సేవలందిస్తున్న లయన్స్ క్లబ్‌కు రెండు ప్రత్యేక అవార్డులు రావటం గర్వకారణం అన్నారు. అనంతరం అనంతపురం ప్రఖ్యాత్ దంత వైద్యశాల దంత వైద్యనిపుణులు డాక్టర్ అభిషేక్ దంత సంరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. దంతాలు, చిగుళ్ల సమస్యలతో సతమతవుతున్న 130 మందిని పరీక్షించారు. వారికి టూత్ పేస్టు, టూత్ బ్రెష్‌లను అందజేశారు. ఇదిలావుండగా పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని వివరిస్తూ 300 మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళీకృష్ణ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు రఘువీర్ రావు, ప్రధాన కార్యదర్శి పత్రా శ్రీనివాసులు, అరుణబాయ్, షేక్షావలి, గంగశేఖర్, ప్రసాద్, అల్లెపురం నాగరాజు, కొండూరు అమర్నాథ్ రెడ్డి,


దంత సమస్యలతో సతమతవుతున్న వారిని పరీక్షిస్తున్న వైద్యులు


మొక్కలు పంపిణీ చేస్తున్న డాక్టర్ తిరుపతినాయుడు

# నేడు పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి భూమిపూజ



**తాడిపత్రి, అక్టోబర్ 26:**
పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి ఈనెల 28న భూమి పూజ నిర్వహించనున్నారని ఎమ్మెల్యే కార్యాలయం ఆదివారం ప్రకటన విడుదల చేసింది. మంగళవారం ఉదయం 10 గంటలకు తాడిపత్రి పట్టణం సంజీవ్ నగర్‌లోని సాయిబాబా ఆలయం దగ్గర 34 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి భూమి పూజ కార్యక్రమం ఉంటుంది. ఉదయం 11 గంటలకు సీబీ రోడ్ లోని శ్రీకృష్ణదేవరాయల విగ్రహం దగ్గర 18 లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పనులకు భూమి పూజ కార్యక్రమం చేయనునారు. ఉదయం 11:30 గంటలకు నంద్యాల రోడ్డు నందు విశాల్ మార్ట్ వెనక భాగంలో 36 లక్షల వ్యయంతో తాగునీటి పైప్‌లైన్ కు భూమి పూజ చేస్తారు. తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, జేసీ అభిమానులు, మునిసిపల్ కౌన్సిల్ సభ్యులు అందరూ ఉదయం 9గంటలకు ఎమ్మెల్యే నివాసం వద్దకు చేరుకోవాలని పార్టీ కోరింది.


మహిళకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న దృశ్యం

# మహిళకు నిత్యావసర సరుకులు పంపిణీ

**తాడిపత్రి, అక్టోబర్ 26:**
స్థానిక శ్రీనివాస పురంలో నివసిస్తున్న సుజాతమ్మకు ఆదివారం ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు అందజేశారు. ఈసందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపకులు నారబోయిన శంకర్ మాట్లాడుతూ బాల ఓబులేసు పక్షవాతంతో ఇటీవల మరణించారని, ఆ కుటుంబం ఆర్థికంగా చితకపోవడంతో ఆ కుటుంబానికి ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో రూ. 5,000 విలువ చేసే నిత్యవసర సరుకులు బాల ఓబులేసు భార్య సుజాతమ్మకి అందజేశామని తెలిపారు. సమాజ సేవ చాలా ఉన్నతమైనదని మహా యోగులు సెలవిచ్చారని, అటువంటి సేవ తమకు లభించడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు గురప్ప అధ్యక్షులు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి రామేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, సభ్యులు అర్చకులు మారుతీ ప్రసాద్, కుటుంబ సభ్యులు భాను, జయంతి పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో సామూహిక పారాయణం

**అనంతపురం కల్చరల్, అక్టోబర్ 26:**
కార్తీకమాసం పంచమి తిథి మూలా నక్షత్రంను పురస్కరించుకొని శ్రీ శృంగేరి శంకరమఠంలో సామూహిక పారాయణాలు భక్తిశ్రద్ధలతో ఆలపించారు. నగరంలోని శారద నగర్ లోని శ్రీ శృంగేరి శంకర మఠం నందు ఉభయ గురువుల ఆదేశాలు అనుగ్రహాలను మేర లోక కళ్యాణార్థం పారాయణమును శ్రీ ఆదిశంకరాచార్యులు చంద్రమౌళీశ్వరి స్వామి సన్నిధానంలో నిర్వహించారు. పారాయణంలో చిన్నారులు మహిళలు విష్ణు సహస్రనామం లలితా పారాయణం మణిద్వీప వర్ణన భగవద్గీత పారాయణాలు భక్తిశ్రద్ధలతో ఆచరించారు. మహా మంగళ హారతి అనంతరం అన్న ప్రసాద విచారణ నిర్వహించారు. కార్యక్రమంలో బ్రాంచ్ హెడ్ సత్యప్రసాద్ మేనేజర్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు


సామూహిక పారాయణం చేస్తున్న భక్తులు

## 10వ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు

# సాగర్ సిమెంట్స్ ప్రోత్సాహక బహుమతులు

**యాడికి, అక్టోబర్ 26 :**
యాడికి మండల పరిధిలోని గుడిపాడు గ్రామ సమీపంలో ఉన్న సాగర్ సిమెంట్స్‌లో సాగర్ సిమెంట్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రభుత్వ పాఠశాలలల్లో గత విద్యా సంవత్సరం 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ప్రథమ, ద్వితీయ , తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకి సంస్థ వ్యవస్థాపకులు సమ్మిడి వీరారెడ్డి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా బహుమతుల ప్రదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మొదటి ర్యాంకర్ కి 20,000 రూపాయలు, ద్వితీయ ర్యాంకర్ కి 15,000 రూపాయలు, తృతీయ ర్యాంకర్‌కి 10,000 చొప్పున అందచేశారు. ఈ సందర్భంగా సంస్థ హేచ్.ఆర్ డి.జి.యం ప్రభాకర్ రెడ్డి మాట్లడుతూ సమ్మిడి వీరారెడ్డి పెద్దగా చదువుకోనప్పుడికి వారి సంతానాన్ని మంచి చదువులు చదివించి వ్యాపారవేత్తలుగా ఉన్నతస్థానంలో నిలిపారని తెలిపారు ఆయన ఒక చిన్న రోడ్ కాంట్రాక్టర్ నుండి వ్యాపారవేత్తగా ఎదిగిన తీరును వివరించారు. అలాగే అందరు చదువుకోవలని ఆయన ఆశించేవారని అందులో భాగంగానే ఆయన పేరుమీద ఇలాంటి సేవా కార్యక్రమాలు సంస్థ యాజమాన్యం చేస్తున్నరని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ వి.పి.ఈ.పి రంగా రెడ్డి మాట్లాడుతు ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు అలాగే ప్రతి విద్యార్థి మంచి చదువులు చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ప్రతి విద్యార్థి నిర్దిష్ట లక్ష్యాలని ఏర్పరచుకొని వాటిని సాధిచాలని పిల్లలకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో యం.ఈ.ఓ 2 . ధన లక్ష్మి , మండలంలోని అన్ని జిల్లా పరిషత్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు సంస్థ జి.యం లు జయరామి రెడ్డి, ప్రసాద్ అన్ని డిపార్ట్మెంట్ హేడ్స్ పాలుగొన్నారు. అలాగే యం.ఈ.ఒ ఆఫిస్ వారికి సంస్థ తరుపున ఒక కంప్యూటర్ అందజేశారు. కార్యక్రమం అనతరం విందు ఎర్పాటు చేసారు.


పదవ తరగతిలో ప్రతిభ కనబడిచిన విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న సాగర్ సిమెంట్స్ అధికారులు


ఎంఈఓ కార్యాలయాలకి కంప్యూటర్ ఆందిస్తున్న సాగర్ సిమెంట్ కర్మాగారం యజమాన్యం




# శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పుష్పాలంకరణ

**తాడిపత్రి, అక్టోబర్ 26:**
తాడిపత్రిలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం కార్తీకమాసం శోభసం సంతరించుకుంది. కార్తీక మాసంలో ఐదవ రోజున శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి క్షేత్రంలో వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. పుష్పాలంకరణలో శ్రీ బుగ్గ రామ లింగేశ్వర స్వామి భక్తులకు దర్శనమిచ్చారు.

# సనాతన ధర్మాన్ని పరిరక్షించడానికి విహెచ్‌పి కార్యకర్తలు నడుం బిగించాలి

**అనంతపురం కల్చరల్, అక్టోబర్ 26 :**
విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు సనాతన ధర్మాన్ని పరిరక్షించడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని వక్తలు పేర్కొన్నారు. విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర ప్రాంతీయ వికాస్ వర్గ రెండు రోజులపాటు అనంతపురంలోని మండల పరిధిలోని ఎరా పాఠశాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర విశ్వహిందూ పరిషత్ ప్రాంతీయ కార్యదర్శి కోటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు పాలంకి వెంకటరమణయ్య లతోపాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వ హిందు పరిషత్ లోని ప్రతి కార్యకర్తలు హైందవ ధర్మానిని పరిరక్షిస్తూ సనాతన ధర్మాన్ని కాపాడడానికి నడుంబిగించాలని పేర్కొన్నారు. హిందూ దేవాలయాల పైన హిందువుల పైన జరుగుతున్న అఘూత్యాలను ఎదుర్కోవాలన్నారు. జిహాద్ అనే నినాదాన్ని కూకటి వేళ్లతో సహా పెగిలించాలి అని ఏ ప్రాంతంలో అయినా హిందువుకు అన్యాయం జరిగితే ఆ ప్రాంతంలోని ప్రాంత వికాస్ వర్గ వాళ్లు వారికి అండగా ఉండాలన్నారు. అన్యాయాన్ని ఎదుర్కోవటానికి యుద్ధం చేయాలి, శాంతియుతంగా మనము చేసే యుద్ధం భగవంతుడు కూడా తోడుగా నిలుస్తాడన్నారు. కార్యక్రమంలో రవికుమార్ శ్రీనివాసరెడ్డిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, విశ్వనాథ రెడ్డి రమణ బాబు సోమశేఖర్, చిరంజీవి రెడ్డి రవి లతోపాటు దాదాపు 200 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సభ్యులు

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

## 50 సంవత్సరాల తర్వాత కలయిక..

**యాడికి, అక్టోబర్ 26 :**
యాడికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం 1974-75 పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. ముందుగా పూర్వ విద్యార్థులు సరస్వతి విగ్రహం, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.విగ్రహాలకు పూలమాల సమర్పించి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం వారు తమ గత అనుభవాలు నెమరు వేసుకున్నారు. ఆనాడు విద్యార్థి దశలో గురువులు తమకు బోధించిన విద్యాభ్యాసం గురించి తాము ఆడుకున్న క్రీడల గురించి తాము తిరిగిన వివిధ ప్రదేశాల గురించి ముచ్చటించుకున్నారు. ఆనాటి మధురస్మృతులను గుర్తుకు చేసుకున్నారు. 50 సంవత్సరాల ఆనాడు గురువుల చేతిలో తాము అనుభవించిన అనుభవాల గురించి , నాట గురువులు బోధించిన విధానం గురించి ఒకవైపు వల్లే వేసుకుంటూ మరోవైపు బెత్తం దెబ్బలతో తాము శిక్షించబడిన విధానము గురించి గుర్తు చేసుకుంటూ ఆ రోజులు మళ్లీ తిరిగి రావని మరోవైపు బాధపడుతూ , చిన్ననాటి విద్యార్థి దశ అమూల్యమైనదని అది ప్రతి ఒక్కరి జీవితంలో మధురమైన దని తెలుపుతూ ఆనందంగా గడిపారు.

ప్రత్యేక ఆకర్షణగా ఆనాటి గురువులు విజయభాస్కర్ రెడ్డి. సుబ్బారెడ్డి.శేషారెడ్డి లను శాలువాతో పూలబాలతో సత్కరించారు పాదాభివందనాలు చేశారు. తదితరులు ఈ కార్యక్రమానికి హాజరై తమ అమూల్యమైన సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్బాషా. హరికృష్ణ. ఈరన్న. రాజశేఖర్. లింగం శేఖర్. తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు


అప్పటి ఉపాధ్యాయులకు సన్మానం చేస్తున్నపూర్వ విద్యార్థులు


అప్పటి ఉపాధ్యాయులకు సన్మానం చేస్తున్నపూర్వ విద్యార్థులు


వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్

# ఉచిత హోమియో వైద్య శిబిరం

**అనంతపురం కల్చరల్ , అక్టోబర్ 26:**
నగరంలోని శారద నగర్ శ్రీ శృంగేరి శంకరమఠంలో ఉచితఉచిత హోమియో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కదిరి తిరుపతి హైవే ఎస్ జె ఆర్ డాక్టర్ వలిత హోమియోపతి క్లినిక్ వారు ఏర్పాటు చేసి కాలనీవాసులకు పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వంశీకృష్ణ, వనిత, శంకరమఠం బ్రాంచ్ మేనేజర్ సత్యప్రసాద్ లు మాట్లాడుతూ ప్రతి నెల 4వ ఆదివారం నాడు ఉదయం 10 నుండి 12 ప్రతి నెల 4వ ఆదివారం నాడు ఉదయం 10 నుండి 12.30.గంటల వరకు డిపి విత్ రాక్ష వైద్య పరీక్ష నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారన్నారు. కాలనీవాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మంగళ కైశిక ద్వాదశి పోస్టర్లు విడుదల

**అనంతపురం కల్చరల్, అక్టోబర్ 26:**
తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి అనంతపురం జిల్లా మనగుడి కార్యక్రమంలో భాగంగా కార్తీక మాసం నందు మంగళ కైశిక ద్వాదశి పోస్టర్లను ఆదివారం ఆవిష్కరించారు. నగరంలోని టీటీడీ కల్యాణ మండపము నందు హిందూధర్మ ప్రచారి మండల సభ్యులు శ్రీపాదవేణి నాగేశ్వరి, కావ్య నిర్వహణ అధికారి బాబులు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఈ సంవత్సరం 30వ తేదీ నుండి నవంబర్ రెండో తేదీ వరకు 7 రోజులు కార్తీక మాస సప్తాహం హరినామ సంకీర్తనకార్యక్రమం రెండు ప్రాంతాలలో ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. సప్తాహము హరినామ సంకీర్తన కార్యక్రమం అనంతపురం జిల్లా రాప్తాడు మండలం బండమీదపల్లెందు ఏడు రోజులు ఉంటాయి అన్నారు.



కార్తీక మాసం విశిష్టత తెలిపే పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**యాడికి. అక్టోబర్ 26 :**
యాడికి మండల పరిధి లోని రాయలచెరువు గ్రామం లోని గుత్తి .తాడిపత్రి 67 వ జాతీయ రహదారి సుంకులమ్మ దేవాలయం సమీపము నందు ఆదివారం రాయలచెరువు గ్రామానికి చెందిన ఆదర్శ పాఠశాలల్లో నైట్ వాచ్‌మన్‌గా విధులు నిర్వహిస్తున్న పుల్లయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ద్విచక్ర వాహనంలో వెళుతున్న పుల్లయ్యను బులోరా వాహనం వేగంగా గుద్ది వెళ్లడంతో పుల్లయ్య అక్కడికక్కడే మృతి చెందినట్లు వారు తెలిపారు .కాగా మృతుడికి భార్య ఇద్దరు కుమారులున్నట్లు వారు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు.


రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పుల్లయ్య

# ఆర్‌ఎంపిలతో ప్రభుత్వ వైద్యాధికారి ప్రత్యేక సమావేశం

**యాడికి, అక్టోబర్ 26 :**
ఆదివారం ప్రభుత్వ వైద్యాధికారి దేవరాజన్ గ్రామంలోని ప్రైవేట్ ఆర్‌ఎంపి వైద్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు ఆయన ఆర్‌ఎంపి వైద్యులకు ప్రత్యేకమైన పలు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌ఎంపి పేరు ముందు డాక్టర్ అనే పదం తీసివేయాలని, ఆయా ప్రైవేటు వైద్యశాలలో ప్రథమ చికిత్స సర్టిఫికెట్ కలిగి ఉండి , వాటి నకలును ప్రదర్శించాలని. , ఆ సర్టిఫికెట్ను ప్రభుత్వ వైద్యశాలకు అందించాలని , సూదులు , స్టెరాయిడ్స్ , తదితర వాటిని వినియోగించరాదని అవగాహన లేని వైద్యము రోగులకు అందించకూడదని , శిశువులకు గర్భవతులకు వైద్యం చేయరాదని , అత్యవసర కేసులను క్రిమి సంహారగా మందు తాగిన కేసులను అగ్ని ప్రమాద కేసులను వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులకు పంపాలని , గాయాలకు ,తెగిన అవయవాలకు కుట్లు వేయరాదని , గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయరాదని , వాటి వివరాలు బహిర్గతం చేయరాదని తదితర సూచనలు సలహాలు అందించారు. వీటిని అధికమించినచో అలాంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో రాయలచెరువు వైద్యాధికారి దేవరాజన్‌తో పాటు సూపర్వైజర్ షబ్బీర్ అహ్మద్.ఆర్‌ఎంపీ వైద్యులు పాల్గొన్నారు.


ఆర్‌ఎంపి వైద్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన వైద్యాధికారి దేవరాజల


ఆర్‌ఎంపి వైద్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన వైద్యాధికారి దేవరాజల

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

## ఎమ్మెల్యే పరిటాల సునీత..

**అనంతపురం రూరల్, అక్టోబర్ 26 :**
ఎన్టీఆర్ వైద్య సేవలపై ఎవరూ ఆందోళన చెందవద్దని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 9మందికి ఆయా మండలాల నాయకులతో కలిసి రూ. 9.47లక్షల చెక్కులు అందజేశారు. లబ్ధిదారులు ఎమ్మెల్యే సునీత, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవలు అందని వారిని సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదుకుంటున్నారన్నారు. ఎప్పుడైనా పేదలకు ఆరోగ్యపరంగా సాయం చేయాలంటే.. ముఖ్యమంత్రి వెంటనే స్పందిస్తున్నారన్నారు. ఇప్పటికే రాప్తాడు నియోజకవర్గంలోని లబ్ధిదారులను పెద్ద ఎత్తున సీఎంఆర్‌ఎఫ్ ద్వారా బిల్లులు మంజూరు చేసి ఆదుకున్నామన్నారు.



శ్రీ సిద్దేశ్వర స్వామికి పూలతో అలంకరణ

# శ్రీ సిద్ధేశ్వర స్వామికి కార్తీక మాస పూజలు

**అమరాపురం, అక్టోబర్ 26:**
మండల పరిధిలో హేమావతిలో వెలసిన పురాతన కాలము నాటి దేవాలయం శ్రీ క్షేత్రం సిద్దేశ్వర స్వామి ఆలయం ప్రతిఏటా శ్రీ సిద్దేశ్వర స్వామికి కార్తీకమాస పూజలు ఈనెల 22 గురువారం నుండి 45 రోజులు విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. డిసెంబర్ 4వ తేదీ గురువారం మార్గశిర పౌర్ణమి రోజున పూలరథోత్సవం, మరియు లక్షద్వీపోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. శ్రీ సిద్దేశ్వర స్వామికి ఆదివారం తెల్లవారుజాము నుండి అభిషేకం, రుద్రాభిషేకం వివిధ రకాల పూజలు అర్చకులు నిర్వహించారు. కార్తీకమాసం సందర్భంగా కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు, భక్తులు తెచ్చిన పూలతో శ్రీ సిద్దేశ్వర స్వామిని పూలతో అలంకరణ చేశారు. వచ్చిన భక్తాదులకు మహా మంగళహారతి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.



రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్ఐ గోపి

# రౌడీ షీటర్లపై ఓ కన్నువేసే ఉంటాం

ఎస్సై గోపి..

**తనకల్లు అక్టోబర్ 26:**
తనకల్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నేడు క్రియాశీల రౌడీషీటర్లతో ఎస్సై గోపి సమీక్ష నిర్వహించి వారితో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా చట్టం శాంతిభద్రతలను పాటించాలని, భవిష్యత్తులో ఎటువంటి నేరపూరిత చర్యలకు పాల్పడకూడదని హెచ్చరించారు.. రౌడీషీటర్ల ప్రవర్తనపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు.



పేకాటరాయుళ్లను అరెస్టు చేసిన పోలీసులు


# పేకాటరాయుళ్ల అరెస్ట్

ఎస్సై గోపి..

**తనకల్లు అక్టోబర్ 26:**
తనకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని నారేవాండ్లపల్లి గ్రామ పరిసర ప్రాంతాల్లో ఎస్సై గోపి ఆయన సిబ్బంది తో జూదరులపై దాడి నిర్వహించారు. ఈ దాడిలో ముగ్గురిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి రూ.3,150 నగదు స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# శ్రీ కెంచమాంబా దేవికి తమలపాకు పూజ

**అమరాపురం, అక్టోబర్ 26:**
మండల పరిధిలో తమ్మడే పల్లి పంచాయతీ గౌడన కుంట గ్రామంలో వెలసిన శ్రీ కేం చమాంబా దేవి ఆలయం. కార్తీక మాసం ఆదివారం సందర్భంగా శ్రీ కేంచమాంబా దేవికి తమలపాకు పూజ, అభిషేకం, సోడా సోపాచార పూజలు, కుంకుమ అర్చన, పంచామృత అభిషేకం విశేష పూజలు అర్చకులు చిదానంద స్వామి, దొడ్డయ్య స్వామి నిర్వహించారు. పూలతో అలంకరణ చేశారు. మహిళల అధిక సంఖ్యలో దీపాలను వెలిగించారు వచ్చిన భక్తాదులకు. మహా మంగళహారతి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. చుట్టుప్రక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



శ్రీ కెంచమాంబ దేవికి తమలపాకుతో అలంకరణ పూజలు. దీపాలు వెలిగించిన

# ప్రారంభమైన అయ్యప్ప దీక్షలు

**ముదిగుబ్బ, అక్టోబర్ 26:**
అయ్యప్ప స్వామికి ప్రీతికరమైన కార్తీక మాసంలో భక్తులు అయ్యప్ప దీక్షకు పెద్ద ఎత్తున పూనుకుంటున్నారు. ముదిగుబ్బలో పులివెందుల రోడ్డులో ఉన్న శ్రీ పంచగిరీష అయ్యప్ప స్వామి దేవాలయం నందు ప్రతి ఏటా కార్తీక మాసం మొదలు నుండి జనవరి వరకు వేలాది మంది భక్తులు అయ్యప్పమాల దీక్ష స్వీకరించి నిత్యం ఉదయం సాయంత్రం పూజలు నిర్వహిస్తుంటారు. గడిచిన మూడు రోజుల నుండి గురు స్వామి ఎర్రప్ప స్వామి నుండి పెద్ద ఎత్తున భక్తులు మాలను ధరించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. మాల ధరించే భక్తుడి చేత గురుస్వామి హరిహరసుతుని పలికించి, స్వామి దీక్షలోని నియమాలు ఉచ్చరింపజేయించి తెలియపరచి ఉపదేశం చేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ సోమగుట్ట సింగారెడ్డి తెలిపారు. అదేవిధంగా ప్రతి యేటా వలె అయ్యప్ప మాల దీక్ష దారులకు ఆలయంలో భిక్ష, ఇతరత్రా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారుచారు.



దీక్ష స్వీకరించిన అయ్యప్ప స్వాములు

# విగ్రహావిష్కరణ కార్యక్రమాలను విజయవంతం చేయండి

## అగళి మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు శిల్పకెంచుయాదవ్, శివరాములు

**అగళి, అక్టోబర్ 26 :**



మడకశిర శాసనసభ్యులు ఎం.ఎస్.రాజు,మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో సోమవారం మడకశిర నియోజకవర్గంలోని రొళ్ల మండలం రత్నగిరి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ,మడకశిర మునిసిపాలిటీ పరిధిలోని బేగార్లపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్లమెంటు సభ్యులు, ప్రభుత్వ విప్‌లు, శాసనమండలి సభ్యులు,శాసనసభ సభ్యులు దాదాపు 20 మంది హాజరవుతున్నారని అగళి మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు శిల్పకెంచుయాదవ్, శివరాములు తెలిపారు. ఉదయం 10.00 గంటలకు రొల్ల మండలం రత్నగిరి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం, 11.00 గంటలకు మడకశిర మున్సిపాలిటీ పరిధిలోని బేగార్లపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం ఉంటాయన్నారు. ఉదయం 11:30 గంటలకు బేగార్లపల్లి వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభలో పాల్గొనడం జరుగుతుందన్నారు. ఈ బృహత్ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు,వివిధ హోదాలలో ఉన్న ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు,మహిళలు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పాల్గొని పై కార్యక్రమాలను విజయవంతం చేయాలని మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు శిల్ప కెంచు యాదవ్ శివరాములు విజ్ఞప్తి చేశారు.

# విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తరలిరండి






*మండల పార్టీ కన్వీనర్ జి కె ఈరన్న, .*
*సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి..*
*మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడ్..*
*ఏపీఐఐ సి డైరెక్టర్ రామక్రిష్ణ..*

**రోళ్ల, అక్టోబర్ 26 :**
మడకశిర శాసనసభ్యులు ఎం.ఎస్.రాజు,మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో సోమవారం మడకశిర నియోజకవర్గంలోని రొళ్ల మండలం రత్నగిరి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ,బస్టాండ్ భూమిపూజ తోపాటు మడకశిర మునిసిపాలిటీ పరిధిలోని బేగార్లపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్లమెంటు సభ్యులు, ప్రభుత్వ విప్‌లు, శాసనమండలి సభ్యులు,శాసనసభ సభ్యులు దాదాపు 20 మంది హాజరవుతున్నా కార్యక్రమానికి మండలం నుంచి అధిక సంఖ్యలో కూటమి నాయకులు కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని మండల పార్టీ కన్వీనర్ జి కె ఈరన్న, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడ్, ఏపీఐఐ సి డైరెక్టర్ రామక్రిష్ణ తెలిపారు.ఉదయం 10 గంటలకు రొళ్ల మండలం రత్నగిరి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ బస్టాండ్ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం.ఉదయం 11.00 గంటలకు మడకశిర మున్సిపాలిటీ పరిధిలోని బేగార్లపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం. ఉదయం 11:30 గంటలకు బేగార్లపల్లి వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు,వివిధ హోదాలలో ఉన్న ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు,మహిళలు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు.





## వైద్య కళాశాల ప్రైవేటీకరణకు నిరసనగా

# కోటి సంతకాల సేకరణ

**అగళి,అక్టోబర్ 26 :**
మండల పరిధిలోని ఇనగలూరు తదితర గ్రామాలలో ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో భాగంగా మడకశిర నియోజకవర్గం సమన్వయ కర్త ఈరలక్కప్ప పాల్గొని కోటి సంతకాల సేకరణను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సీపి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద విద్యార్థులకు వైద్య విద్య ను చేరువ చేయడమే లక్ష్యంగా వైద్య కళాశాల నిర్మాణాలు చేపడితే వాటిని కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని చూడడం దుర్మార్గం అన్నారు. గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలు మెరుగు పరచేందుకు వైకాపా ఎంతో కృషి చేసిందన్నారు.వైద్య కళాశాలలో పేద విద్యార్థులకు వైద్య విద్య అభ్యసించుకోవాలనే ఉద్దేశ్యంతో విద్యార్థుల కోసం చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ గురించి గడప గడప కు వెళ్ళి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్,సర్పంచ్ ముద్ద రాజు, సీనియర్ నాయకులు మైలారప్ప, మహిళా నాయకురాలు లలితమ్మ,సోషల్ మీడియా కన్వీనర్లు, నూతనంగా ఎన్నుకొన్న వివిధ విభాగాల కమిటీ నాయకులు,వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



సంతకాల సేకరణలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు

# లోన్, బెట్టింగ్ యాప్‌ల జోలికిపోవద్దు

## రామాపురంలో వారధి అవగాహన.. ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్



ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పిస్తున్న డిఎస్పి హేమంత్ కుమార్

**బత్తలపల్లి, అక్టోబర్ 26:**
లోన్,బెట్టింగ్ యాప్ల జోలికి అసలు పోవద్దని ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ సూచించారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, ధర్మవరం డిఎస్పీ హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో బత్తలపల్లి మండలంలోని రామాపురం గ్రామంలో వారధి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ హేమంత్ కుమార్ మాట్లాడుతూ, లోన్ యాప్‌లు, బెట్టింగ్ యాప్‌ల జోలికి అస్సలు పోవద్దని, అలాగే తెలియని లింకులను క్లిక్ చేసి మోసపోవద్దని ప్రజలను హెచ్చరించారు. మహిళల భద్రత, చిన్నారుల రక్షణ పోలీస్ శాఖకు ప్రథమ కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రోడ్డు ప్రమాదాలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, సైబర్ నేరాలు, డ్రగ్స్ వినియోగం పైన ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు, వాటి పర్యవసానాలు, వాటిని ఏ విధంగా ఎదుర్కోవాలనే విషయాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గ్రామ ప్రజలకు సరళంగా అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించారు.నేటి సాంకేతిక యుగంలో మొబైల్ ఫోన్ వినియోగం విపరీతంగా పెరిగిందని, దీనినే అదునుగా చూసుకుని సైబర్ నేరస్తులు అనేక మందిని తమ వలలో వేసుకుని మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. బాధితుల్లో విద్యావంతులు, టెక్నాలజీ గురించి తెలిసిన వారే ఉండటం బాధాకరమని అన్నారు. తరచుగా రోడ్డు ప్రమాదాలు జరగడానికి ముఖ్య కారణం మద్యం సేవించి వాహనాలు నడపడమేనని డిఎస్పీ తెలిపారు. ఇటువంటి వాటిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ అవగాహన కార్యక్రమంలో ధర్మవరం రూరల్ సీఐ ప్రభాకర్, బత్తలపల్లి ఎస్సై సోమశేఖర్, పోలీస్ సిబ్బందితో పాటు రామాపురం గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



అవగాహన కార్యక్రమంలో గ్రామస్తులతో మాట్లాడుతున్న డిఎస్పి హేమంత్ కుమార్

# బాలకృష్ణపై అవాకులు, చెవాకులు పేలితే సహించేది లేదు

## బాలకృష్ణ గురించి మాట్లాడే ముందు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలి.. ఎమ్మెల్యే రాజు..

**రోళ్ల, అక్టోబర్ 26 :**
పద్మభూషణ్, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పై ప్రతిపక్ష పార్టీ శాసనసభ్యుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు తీవ్రంగా ఖండించారు. బాలకృష్ణను ఉద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యలపై తక్షణమే జగన్మోహన్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మరోసారి బాలకృష్ణపై అవాకులు, చెవాకులు పేలితే అభిమానులెవ్వరూ సహించే పరిస్థితి ఉండదని జగన్మోహన్ రెడ్డిని హెచ్చరించారు. అనంతపురంలోని తన నివాసంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ....వైఎస్ జగన్మోహన్ రెడ్డి నందమూరి బాలకృష్ణ అసెంబ్లీలో మద్యం సేవించి మాట్లాడారంటూ చేసిన వ్యాఖ్యలు దుర్మార్గం అన్నారు. సమాజంలో గౌరవ మర్యాదలు కలిగిన వారిపై ఉద్దేశపూర్వకంగా బురదజల్లడం జగన్మోహన్ రెడ్డికి, వైసీపీ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. మంచితనానికి బాలకృష్ణ మారుపేరు అని, తన పని తాను చేసుకుపోయే మనస్తత్వం ఉన్న వారు బాలకృష్ణ అని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డిలా తండ్రి పదవిని, పార్టీని అడ్డుపెట్టుకుని అవినీతి, అక్రమాలు, దుర్మార్గలకు పాల్పడే మనస్తత్వం బాలకృష్ణకు లేవని వివరించారు. బాలకృష్ణ గురించి మాట్లాడేముందు ఒళ్లు దగ్గరపెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు



కోటి సంతకాల పత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు. సమావేశంలో మాట్లాడుతున్న అసెంబ్లీ బూత్ ఇంచార్జ్ నాగేంద్ర

# కోటి సంతకాల సేకరణ

**రోళ్ల, అక్టోబర్ 26 :**
రోళ్ళ మండలంలోని ఎం. రాయపురం,దొడ్డేరి గ్రామ పంచాయతీ పిల్లిగుండ్లు గ్రామంలో ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో భాగంగా మడకశిర నియోజకవర్గం సమన్వయ కర్త ఈరలక్కప్ప పాల్గొని కోటి సంతకాల సేకరణను ప్రారంభించారు.ఈ సందర్భంగా పిల్లిగుండ్లు గ్రామం లో వై, ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల లేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్సీపి మన రాష్ట్ర పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద విద్యార్థులకు వైద్య విద్య ను చేరువ చేయడమే లక్ష్యంగా వైద్య కళాశాల నిర్మాణాలు చేపడితే వాటిని కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని చూడడం దుర్మార్గం అన్నారు. గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలు మెరుగుపరచడానికి వైసిపి ఎంతో కృషి చేసిందన్నారు. వైద్య కళాశాలలో పేద విద్యార్థులకు వైద్య విద్య అభ్యసించుకోవాలనే విద్యార్థుల కోసం చెప్పటీన కోటి సంతకాల కార్యక్రమంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ గురించి గడప గడప కు వెళ్ళి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ నరసింహారెడ్డి, సర్పంచ్ నరసింహప్ప, జె సి ఎస్ అసెంబ్లీ ఇంచార్జ్ నాగేంద్ర,వార్డ్ మెంబెర్ వజిర్ షైక్, నాయకులు శ్రీనివాస్, ఎర్రగుంటేశ్వర, సోషల్ మీడియా కన్వీనర్లు, నూతనంగా ఎన్నికైన వివిధ విభాగాల కమిటీ నాయకులు,వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, పాల్గొన్నారు.



వై ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలు లేసి నివాళులర్పిస్తున్న నాయకులు.
ఎం. రాయపురం లో కోటి సంతకాలు కార్యక్రమం లో భాగంగా సంతకాలు సేకరిస్తున్న నాయకులు

# వైసిపి సీనియర్ నాయకుడి తనయుడి అంత్యక్రియలు

*నివాళులర్పించిన నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప..*



మృతుడు మహేష్ ( ఫైల్ ఫోటో)

**అగళి, అక్టోబర్ 26:**
మండల పరిధిలోని ఎం ఎం పాళ్యం గ్రామానికి చెందిన వైస్సార్సీపీ సీనియర్ నాయకులు సత్యనారాయణప్ప ఏకైక తనయుడు మహేష్ కు వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే, ఈ ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై అప్పటినుండి బెంగళూరులో వైద్యం చేయించుకుంటూ శనివారం తుది శ్వాస విడిచారు. బెంగళూరు నుండి ఆదివారం మృతదేహాన్ని తీసుకొచ్చి అంత్యక్రియలు జరిపారు. విషయాన్ని తెలుసుకున్న మడకశిర నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త ఈరలక్కప్ప అంత్యక్రియలు జరపకముందే వచ్చి మహేష్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రగాఢ సంతాపం తెలిపారు. కార్యక్రమంలో ఆయనతో పాటు మండల పార్టీ కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, సీనియర్ నాయకులు నాగరాజు, తిమ్మరాయప్ప, బోజేగౌడ,హనుమంతరాయప్ప, హరీష్, వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



: నివాళులర్పిస్తున్న వైకాపా సమన్వయకర్త ఈరలక్కప్ప



ప్రహరీ గోడ ప్రారంభోత్సవంలో కొబ్బరికాయ కొడుతున్న వైసీపీ నేత ప్రదీప్ రెడ్డి, ఎంపీపీ శ్రీవిద్య

# జెడ్పీ నిధులతో నిర్మించిన సచివాలయ ప్రహరీ ప్రారంభం

**పెద్దకడబూరు, అక్టోబర్ 26 :**
పెద్దకడబూరు గ్రామంలోని సచివాలయం- 1కి జెడ్పీ నిధులతో నిర్మించిన ప్రహరీని ఆదివారం గ్రామ సర్పంచ్ రామాంజనేయులు ఆధ్వర్యంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యనిర్వాహక మండలి సభ్యులు పురుషోత్తం రెడ్డి, ఎంపీపీ శ్రీవిద్య, జెడ్పీటీసీ రాజేశ్వరి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జెడ్పీ నిధులు రూ. 3 లక్షల వ్యయంతో సచివాలయం - 1కు ప్రహరీ నిర్మాణం, తాగునీటి పైపులైన్ ఏర్పాటు చేస్తామన్నారు. సచివాలయానికి పనుల మీద వచ్చే ప్రజలకు సచివాలయ వద్ద మంచినీటి వసతి కల్పించడం జరుగుతుందన్నారు. అలాగే 15వ ఆర్థిక సంఘం ద్వారా విడుదలైన పంచాయతీ నిధులతో మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లే



ప్రహరీ ప్రారంభోత్సవంలో కొబ్బరికాయ కొడుతున్న ఈఓఆర్డీ జయరాముడు



సచివాలయం - 1 వద్ద నిర్మించిన ప్రహరీని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ రాజేశ్వరి

రహదారిలో నాప బండలు పాతించినట్లు తెలిపారు. చుట్టు ప్రక్కల ఉన్న కుటుంబాల వారికి ఎన్ని మార్లు హెచ్చరించినా చెత్తాచెదారాన్ని వేసి అపరిశుభ్రం చేస్తుండడంతో దాన్ని అరికట్టడానికి నాప బండలు పాతినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ జయరాముడు, మాజీ వీఆర్వో రామలింగారెడ్డి, వైసీపీ బూత్ కమిటీ తాలూకా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, వైసీపీ యువజన విభాగం జిల్లా కార్యదర్శి శివరామరెడ్డి, వైసీపీ ప్రచార విభాగం తాలూకా అధ్యక్షులు ముక్కరన్న, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మొత్రు రామాంజనేయులు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొగ్గుల అర్లప్ప, వైసీపీ నాయకులు బసలదొడ్డి శివరాం మొత్రు దస్తగిరి, మొత్రు ఈరన్న, శాంతిరాజు, రామాంజనేయులు, బారుసబ్బు అనిల్, జాము కృష్ణంరాజు, పంచాయతీ కార్యదర్శి సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

# కావేరి ట్రావెల్స్ బస్సులో ఖరీదైన 234 సెల్‌ఫోన్లు దగ్ధం

**ఆదోని, అక్టోబర్ 26:**
కావేరి ట్రావెల్స్ బస్సులో ఖరీదైన 234 సెల్‌ఫోన్లు దగ్ధమయ్యాయి. బస్సు ప్రమాదంలో మంటల తీవ్రత పెరగడానికి ఈ సెల్‌ఫోన్ల బ్యాటరీలు పేలిపోవడం కూడా ఓ కారణమేనని ఫోరెన్సిక్ నిపుణులు అంటున్నారు. మంటలకు ఆ ఫోన్లు కాలిపోవడంతో బ్యాటరీలు పేలిపోయిన శబ్దం వచ్చిందని ప్రత్యక్ష సాక్షులు కూడా చెప్పారు. హైదరాబాద్‌కు చెందిన మంగనాథ్ అనే వ్యాపారి రూ.46లక్షలు విలువైన రియల్‌మీ కంపెనీ సెల్‌ఫోన్ల బాక్సులను బస్సులో పార్సిల్ చేశారు. ఇవి బెంగళూరులోని ఫ్లిప్‌కార్టుకు చేరాల్సి ఉంది. అక్కడి నుంచి కస్టమర్లకు అవి సరఫరా అవుతాయి. ప్రమాద విషయం తెలుసుకున్న ఆయన హైదరాబాద్ నుంచి ప్రమాద స్థలానికి చేరుకుని లబోదిబోమన్నారు.
కర్నూలు బస్సు అగ్నిప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక సేవల విభాగం డైరెక్టర్ జనరల్ పి. వెంకటరమణ మరిన్ని వివరాలు వెల్లడించారు. బస్సు లగేజ్ విభాగంలో ఉంచిన కొత్త మొబైల్ ఫోన్లు మంటలను మరింతగా పెంచాయని ఆయన చెప్పారు. ఈ హ్యాండ్‌సెట్లు బెంగళూరులోని ఓ కస్టమర్‌కు పంపించడానికి ఉంచి ఉండవచ్చని తెలిపారు. మొబైల్ ఫోన్ల పేలుళ్లు మాత్రమే కాకుండా, బస్సులో ఏసీ వ్యవస్థకు అమర్చిన విద్యుత్ బ్యాటరీలు కూడా పేలిపోయాయని ఆయన వివరించారు. మంటల తీవ్రత వల్ల బస్సు ఫ్లోర్‌పై ఉన్న అల్యూమినియం షీట్లు కరిగిపోయాయని చెప్పారు. కరిగిపోయిన షీట్ల కింద నుంచి ఎముకలు, బూడిద కిందపడటం చూశామని వెంకటరమణ తెలిపారు. ఇంధన లీకేజీ కారణంగా ముందు భాగంలో మంటలు అంటుకున్నాయని ఆయన వివరించారు. ఎదురుగా వచ్చిన బైక్ బస్సు కింద ఇరుక్కుపోవడంతో దాని నుంచి చిందిన పెట్రోలు తాకిడికి వేడితో లేదా స్పార్క్‌తో మంటలు అంటుకున్నాయని చెప్పారు. దీంతో బస్సు మొత్తం మంటల్లో చిక్కుకుందని తెలిపారు. బస్సు తయారీలో ఇనుము బదులు తేలికపాటి అల్యూమినియం వాడటం వల్ల వాహనం బరువు తగ్గి వేగం పెరుగుతుందని, అయితే అగ్నిప్రమాద సమయంలో ఆ లోపం ప్రమాదాన్ని మరింత పెంచిందని ఆయన చెప్పారు.



బస్సులో ఉన్న సెల్‌ఫోన్లు పేలిపోయిన దృశ్యం



దొంగల నుంచి బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు

# దొంగలు అరెస్ట్

## బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం..

**కోసిగి, అక్టోబర్ 26:**
కోసిగిలో ఉరుకుంద ఆర్చి సమీపంలో నివాసం ఉన్న జోళ్ల లీలావతి ఇంటిలో ఈ నెల 6 తేదీన పట్ట పగలే జరిగిన దొంగతనం కేసుకు సంబంధించి దొంగలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి దొంగిలించిన బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు కోసిగి సిఐ మంజునాథ్, ఎస్సై హనుమంత రెడ్డి లు ఆదివారం నాడు తెలిపారు. ఈ దొంగతనంలో కర్ణాటక కు రాయచూరు పట్టణానికి చెందిన ఆంజినయ్య నుఇతని పై 9 దొంగతనం కేసులు ఒక మర్డర్ కేసు ఉన్నట్లు ,పరుశురాం ఇతనిపై 3 దొంగతనం కేసులు ఒక మర్డర్ కేసు కర్ణాటక లో ఉన్నట్లు తెలిపారు వీరిని కందుకూరు క్రాస్ దగ్గర అరెస్ట్ చేసి వారివద్ద నుండి కోసిగి లో దొంగిలించిన 25 గ్రాముల బంగారు, ఆభరణాలు20 తులాల వెండి, ఆభరణాలు, 6300 రూపాయలునగదును నేరానికి ఉపయోగించిన బైకు నుస్వాధీనం చేసుకొని వారిని రిమాండ్ కు తరలించినట్లుతెలిపారు. కాగా ఈ కేసును సీసీ ఫుటేజీ ఆధారంగా త్వరత గతిన ఛేదించిన ఎస్సై హనుమంత రెడ్డి ని, సిబ్బంది నజీర్, శ్రీనివాసులు, శ్రీనివాసులు లక్ష్మీ నారాయణ రాం ప్రతాప్ లను సిఐ మంజునాథ్ అభినందించారు.

# విద్యుత్ ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగాఉండాలి

## కోసిగి విద్యుత్ శాఖ అధికారి వీరేశ్..

**కోసిగి, అక్టోబర్ 26:**
తుఫాను సమయంలో విద్యుత్ వినియోగదారులు , ప్రజలు విద్యుత్ ప్రమాదాల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని అలాగే జాగ్రత్తలు పాటించాలని కోసిగి మండలం విద్యుత్ ఏ ఈ వీరేశ్ తెలిపారు.ఆదివారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ పోల్స్‌ను తాకరాదని, ఎక్కడైనా వైర్లు తెగిపడిన, స్తంభాలు పడిపోయినా వాటికి దూరంగా ఉండి, వెంటనే విద్యుత్ అధికారికి తెలపాలని తెలియ జేశారు. అలాగే ఇంటిలో తడి చేతులతో, తడి వస్తువులతో విద్యుత్ పరికరాలు తాకరాదన్నారు. డ్యామేజ్ అయిన విద్యుత్ వైర్లను, విద్యుత్ పరికరాలను సొంతంగా రిపేరు చేసుకునే ప్రయత్నం చెయ్యరాదని డ్యామేజ్ అయిన వైర్లను, విద్యుత్ పరికరాలను కూడా తాకరాదన్నారు. విద్యుత్ పరికరాలకు పిల్లలను దూరంగా ఉంచాలని , మోటార్ స్టార్టర్ ల ను డైరెక్ట్ గా తాకరాదని తెలిపారు. విద్యుత్ లైన్ల కింద, పోల్స్ దగ్గర, ట్రాన్స్ఫార్మర్ దగ్గర నిలబడకుండా వాటికి దూరంగా ఉండాలన్నారు. విద్యుత్ వైర్లను తాకటం గానీ, తొక్కటం గానీ చెయ్యరాదని. వర్షాలు పడేటప్పుడు అవసరం అయితే తప్ప బయటికి వెళ్లరాదని,అన్నారు.ఏదైనా విద్యుత్ సమస్య తలెత్తితే వెంటనే ఈ క్రింది ఫోన్ నెంబర్లకు ఏ ఈ వీరేశ్ 944 0813388, కోసిగి టౌన్ లైన్ ఇన్స్పెక్టర్ 94934 59109, గ్రామాలకు సంబంధించి లైన్ ఇన్స్పెక్టర్ 91547 91921 సంప్రదించి ఫోన్ చేసి తెలపాలని ఏ ఈ వీరేశ్ కోరారు.



# వ్యవసాయంలో మార్పులు తీసుకొస్తున్న కృషి విజ్ఞాన కేంద్రాలు

## రైతులకు సాంకేతిక జ్ఞానం చేరవేత.. బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం సందర్శన.. ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం విస్తీర్ణ విభాగం డైరెక్టర్ డా. జి. శివ నారాయణ..

**ఎమ్మిగనూరు, అక్టోబర్ 26 :**
కృషి విజ్ఞాన కేంద్రాలు రైతులకు సాంకేతిక జ్ఞానాన్ని చేరవేస్తూ వ్యవసాయంలో మార్పు తీసుకొస్తున్నాయని ఆచార్య ఎన్.జీ. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ విభాగం డైరెక్టర్ డా. జి. శివనారాయణ అన్నారు. ఎమ్మిగనూరు మండల పరిధిలోని బనవాసి కృషి విజ్ఞాన కేంద్రాన్ని ఆచార్య ఎన్.జీ. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ విభాగం డైరెక్టర్ డా. జి. శివనారాయణ ఆదివారం సందర్శించారు. జాతీయ ఆహార భద్రతా పథకం కింద రైతులకు వేరుశనగ విత్తనాల ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా షెడ్యూల్ కులాల ఉపప్రణాళిక కింద ఎంపికైన రైతులకు పనిముట్లు, కోళ్ల పెంపకానికి కోళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ



కార్యక్రమంలో పాల్గొన్న ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం విస్తీర్ణ విభాగం డైరెక్టర్ డా. జి. శివ నారాయణ



మాట్లాడుతున్న ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం విస్తీర్ణ విభాగం డైరెక్టర్ డా. జి. శివ నారాయణ

కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యం చిన్న రైతుల ఆదాయాన్ని పెంచడం, వ్యవసాయంలో విభిన్నతను ప్రోత్సహించడం, గ్రామీణ జీవనోపాధిని బలోపేతం చేయడం అని పేర్కొన్నారు. రైతులు ఇలాంటి ప్రదర్శనల ద్వారా నేర్చుకున్న పద్ధతులను తమ క్షేత్రాల్లో అనుసరిస్తే, దిగుబడులు గణనీయంగా పెరుగుతాయి" అని తెలిపారు. తదనంతరం, అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగుపై ఏర్పాటు చేసిన మూడు ప్రదర్శన క్షేత్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు నూతన సాంకేతిక పద్ధతుల వినియోగం, నీటి వినియోగ సామర్థ్యం, కీటక నియంత్రణ చర్యల ప్రాముఖ్యతపై వివరించారు.
కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డా. కె. రాఘవేంద్ర చౌదరి మాట్లాడుతూ రైతులకు పంపిణీ చేసిన వేరుశనగ రకం టిసిజిఎస్-1694 (విశిష్ట) గురించి వివరించారు. ఈ రకం అధిక దిగుబడి, సమాన పరిమాణపు గింజలు, తక్కువ గింజతొలుచు నష్టం, మరియు టిక్కా వ్యాధి వంటి సమస్యలకు నిరోధకత కలిగి ఉందని తెలిపారు. అలాగే విత్తన చికిత్స, ఎరువుల వినియోగం, మరియు సమగ్ర సస్యరక్షణ చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించారు. రైతులు ఈ కార్యక్రమంపై సంతోషం వ్యక్తం చేస్తూ, " కృషి విజ్ఞాన కేంద్రం బనవాసి శాస్త్రవేత్తల సలహాలు మా పంటలలో ఎంతో మార్పు తీసుకొచ్చాయి" అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో 60 మంది రైతులు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, యువ నిపుణులు సిబ్బంది పాల్గొన్నారు.



రైతులకు కోళ్లు, విత్తనాలు, పనిముట్లు అందిస్తున్న దృశ్యం

# నవంబర్‌లో డివైఎఫ్ఐ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర..

**ఆదోని, అక్టోబర్ 26:**
డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవలు ఘనంగా నిర్వహించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర పిలుపునిచ్చారు. ఆదోని మండలం డివైఎఫ్ఐ మండల సమావేశం శ్రీకృష్ణ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి హాజరై డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర మాట్లాడారు. నవంబర్ 1,2,3 తేదీలలో జరిగే డివైఎఫ్ఐ 46వ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని తెలియజేశారు. దేశ చరిత్రలో డివైఎఫ్ఐ యువజన సంఘానిది ఘనమైన చరిత్ర అన్నారు. 45 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో అనేక ఉద్యమాలు చేసిందన్నారు. యువజన సంఘాల ఉద్యమాలకు కేరాఫ్ అడ్రస్‌గా ముందు ఉందన్నారు. నిరంతరం నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం పోరాటం చేస్తూ అనేక విజయాలు సాధించిందన్నారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదోనికి పూర్వ వైభవం తీసుకురావాలని అన్నారు. స్పిన్నింగ్ మిల్ పరిశ్రమ కు అనుబంధంగా అనేక చిన్న పరిశ్రమలు ఏర్పడి లక్షలాది మందికి ఉద్యోగాలు ఇచ్చిన ఆదోని నేడు వలసలకు నిలయమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదోని నీ నిర్లక్ష్యం చేసిన పాలకులకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని దానికి డివైఎఫ్ఐ మద్దతిస్తుందని అన్నారు. సమావేశంలో డివైఎఫ్ఐ మండల కన్వీనర్ %దీజ%.వీరేష్ మండల నాయకులు చిరంజీవి, ఉచిరప్ప గర్జప్ప రమేష్ మోహన్ మల్లికార్జున వివిధ గ్రామాల నుండి డివైఎఫ్ఐ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డివైఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర



సదస్సుకు రావాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరెడ్డికి కరపత్రం అందజేస్తున్న దృశ్యం
వైసీపీ నేతలు ప్రదీప్ రెడ్డి, పురుషోత్తం రెడ్డిలను సదస్సుకు రావాలని ఆహ్వానిస్తున్న సీపీఎం నేతలు

# కల్తీ మద్యం పాపం వైసీపీదే

## టీడీపీ కోసిగి మండల అధ్యక్షుడు రామిరెడ్డి..

**కోసిగి, అక్టోబర్ 26 :**
రాష్ట్రంలో కల్తీ మద్యం పాపం వైసీపీ దేనని, గత ఐదేళ్లలో మీరు తెచ్చిన జే బ్రాండ్లలలో కల్తీ మద్యం ఉందని బెంగళూరు చెన్నై అమెరికన్ ల్యాబ్ లు తేల్చి చెప్పాయని కోసిగి మండలం టీడీపీ అధ్యక్షుడు పల్లెపాడు రామిరెడ్డి, ముత్తురెడ్డి, తోవి రామకృష్ణ, నర్సారెడ్డి, అయ్యన్న అరివిలి వీరేశ్ లు అన్నారు. ఆదివారం నాడు వారు కోసిగిలోని వైన్ షాప్ దగ్గర మద్యం కొనుగోలు దారులకు ఏపీ ఎక్సైజ్ శాఖ ప్రవేశ పెట్టిన సురక్ష యాప్ ద్వారా , స్కాన్ చేసి ఎక్కడ తయారు అయిందని,ఏ గోడౌన్ నుండి ఏ షాపు ఓనర్ వెల్లుతున్నది అన్నది తెలుసుకోవచ్చనని తెలిపారు. 13రకాలుగా ఫోరెన్సిక్ ల్యాబ్ ద్వారా కల్తీమద్యం ను గుర్తించటానికి ప్రవేశ పెట్టమని మద్యం కొనుగోలు దారులకు క్లుప్తంగా వివరించినట్లు తెలిపారు.కల్తీ మద్యమంటూ జగన్ చేస్తున్న దుష్ప్రచారాన్ని రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు.వైసీపీ హయాంలో డిజిటల్ సేవలు వినియోగించకుండా డబ్బురూపంలో తాడేపల్లి లో డబ్బును త్వరలో కక్కిస్తామన్నారు.జగన్ కల్తీ మద్యం అంటూ మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ముత్తురెడ్డి తోవి రామకృష్ణ, నాడిగేని అయ్యన్న, చింతల గెని నర్సారెడ్డి , నాడిగేని తాయన్న, వక్రాని వెంకటేశులు, వీరేశ్, కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



వినియోగదారులకు సురక్ష యాప్ గురించి తెలుపుతున్న టీడీపీ నాయకులు

# పెద్దకడబూరు సదస్సుకు రావాలని ఆహ్వానం

**పెద్దకడబూరు, అక్టోబర్ 26 :**
పెద్దకడబూరు గ్రామంలోని సొసైటీ ఆవరణలో నేడు అనగా సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో జరిగే సదస్సును ప్రతి ఒక్కరు హాజరై జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి తిక్కన్న, రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు పరమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం ఎమ్మిగనూరు పట్టణంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యనిర్వాహక మండలి సభ్యులు పురుషోత్తం రెడ్డిలను కలిసి సదస్సుకు హాజరు కావాలని కరపత్రాలను అందజేశారు. అలాగే పెద్దకడబూరులో గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, వైసీపీ బూత్ కమిటీ



గ్రామ సర్పంచ్ రామాంజనేయులుకు సదస్సుకు రావాలని కరపత్రం అందజేస్తున్న దృశ్యం



వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డిని సదస్సుకు ఆహ్వానిస్తున్న దృశ్యం

తాలూకా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, వైసీపీ నాయకులు మాజీ వీఆర్వో రామలింగారెడ్డిని కలిసి సదస్సుకు హాజరు కావాలని కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దకడబూరు, మంత్రాలయం మండలాల్లో అనేక సమస్యలు ఉన్నాయని, తక్షణమే వాటిని పరిష్కరించాలని కోరారు. ఈ మండలాలకు సాగునీరు, త్రాగునీరు, రోడ్లు, డ్రైనేజీలు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాలు కల్పించి తక్షణమే ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆర్డీఎస్ కుడి కాలువ పనులను వెంటనే చేపట్టాలని, అలాగే పులికనుమ ప్రాజెక్టు ద్వారా పెద్దకడబూరు మండలానికి సాగునీరు, తాగునీరు అందించాలన్నారు. గురు రాఘవేంద్ర లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మాధవరం లిఫ్టుకు, సూగూరు లిఫ్టుకు బసలదొడ్డి లిఫ్ట్ ద్వారా సాగునీరు, తాగునీరు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు

# సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్‌తో ప్రజలకు ఎంతో మేలు

### భారత్‌ను మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రధాని కృషి .. ప్రధాని ప్రవేశపెట్టిన పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి.. బిజెపి జిల్లా అధ్యక్షులు జంగంటి వెంకట రామ సుబ్బారెడ్డి.. ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు పాలెంరెడ్డి కిరణ్..

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 26:**
ప్రపంచంలో భారత్‌ను మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రధాని నరేంద్ర మోడీ విశేష కృషి చేస్తున్నారని సూపర్ జివిస్టి సూపర్ సేవింగ్ ప్రజల కోసమే అని కడప జిల్లా బిజెపి అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ప్రొద్దుటూరు పట్టణంలోని శివాయం కూడలిలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు-2 పాలెంరెడ్డి కిరణ్ ఆధ్వర్యంలో ఆత్మ నిర్భర్ భారత్, జీఎస్టీ ప్రచార వాహనాలు, కరపత్రాలను ఏపీ మార్కెట్ ఫెడ్ డైరెక్టర్ వంగల శశి భూషణ్ రెడ్డి, భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షుడు జంగిటి వెంకటసుబ్బారెడ్డి విడుదల చేశారు. అనంతరం సినీహబ్ సమీపంలో ఏర్పాటు చేసిన బీజేపీ అర్బన్-2 కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు భారతదేశంలో తయారు అయ్యే వస్తువులను ఉపయోగిస్తే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని వారికి మేలు జరిగేలా విధంగా అన్ని వస్తువుల పై జీఎస్టీ ధరలను తగ్గించారని తెలిపారు. రక్షణ రంగాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశారన్నారు. భారతదేశాన్ని ప్రపంచంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రధాని నరేంద్ర మోదీ అడుగులు వేస్తున్నారని చెప్పారు. మోదీ ప్రవేశపెట్టిన పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఆత్మ నిర్భర్ భారత్ నినాదంతో ఇంటింటికెళ్లి స్వదేశీ వస్తువులను ఉపయోగించేలా ప్రతిజ్ఞ చేయించాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ నాయకులు సీవీ జయలక్ష్మి, కోనేటి ప్రదీప్ రెడ్డి, బీరం సుబ్బారెడ్డి, పర్లపాడు గౌరీశంకర్, నరేంద్రరావు, విక్రాంత్, గురురాజేష్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధ్యక్షులు జంగంటి వెంకట రామ సుబ్బారెడ్డి


బిజెపి పట్టణ అధ్యక్షులు పాలెం రెడ్డి కిరణ్‌ని సన్మానిస్తున్న వంగల శశిభూషణ్ రెడ్డి


సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న చిన్నారులు

## ఘనంగా నామా ఎరుకలయ్య కమలాక్షుమ్మ ఆరాధనోత్సవాలు

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 26:**
స్థానిక గీతాశ్రమంలో జరుగుతున్న నామ ఎరుకలయ్య కమలక్షుమ్మ ఆరాధన మహోత్సవాలలో భాగంగా ఆదివారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ సందర్భంగా శ్రీ కృష్ణునికి, ఎరుకలయ్య కామాక్షమ్మ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నటరాజ కళాక్షేత్రం నాట్య గురువు మొహిద్దిన్ ఖాన్ ఆధ్వర్యం లో భరతనాట్యం, కూచిపూడి, జానపద నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.


నరసింహారెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మండల అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి

## నరసింహారెడ్డి మృతికి నివాళులు

*మాజీ మండల అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి..*

**అట్లూరు, అక్టోబర్ 26:**
కొండ్రెడ్డి నరసింహారెడ్డి (75) మృతి పట్ల అట్లూరు మండల మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బోవిల్ల అమర్నాథ్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ నివాళులర్పించారు. మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొండ్రెడ్డి నరసింహారెడ్డి శనివారం కడప ప్రైవేట్ వైద్యశాలను చికిత్స పొందుతూ గుండెపోటు అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం మృతదేహాన్ని మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి సందర్శించి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం కొండూరు గ్రామంలో జ్యోతి నాగయ్య భార్య మరణించిన విషయం తెలుసుకొని కొండూరు గ్రామం ఎస్టి కాలనీ లోని మృతురాల ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాలవేసి అనంతరం వారు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అమర్నాథ్ రెడ్డి వెంకట సీనియర్ పాత్రికేయులు కుడమల చిన్నపరెడ్డి, బ్రి.రాజా యాదవ్, పాలకొండు రాజగోపాల్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బోవిల్ల రామకృష్ణారెడ్డి, రోశయ్య గారి కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.


నరసింహారెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మండల అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి



## పిల్లి అపశకునం కాదు..

మనలో చాలామందికి మూఢనమ్మకం..
“పిల్లి ఎదురైతే అశుభం, పని ఆగిపోతుంది. కాసేపు కూర్చోవాలి, నీళ్లు తాగాలి..
కానీ శాస్త్రం పిల్లిని అపశకునం అని ఎక్కడా చెప్పలేదు.
పిల్లి = మార్జాలం
మార్జాలం అంటే “సమూహాన్ని మార్చేది” అని అర్థం. పిల్లి తన పిల్లలను ఒకచోటు నుండి మరొకచోటుకు మార్చుతూ ఉంటుంది. ఇది సంరక్షణ స్వభావం, ఇతర జంతువుల నుండి తన పిల్లలను కాపాడే సహజ గుణం.
శంకరాచార్యులు చెప్పినట్లు..
“కుపుత్రో జాయేత క్వచిదపి కుమాతా న భవతి”
(అర్థం: దుర్మార్గమైన కుమారుడు ఉండవచ్చు, కానీ దుర్మార్గమైన తల్లి ఉండదు)
అందుకే పిల్లి తల్లి స్వరూపం, సంరక్షణ గుణం యొక్క చిహ్నం.
దేవతల సంబంధం..
పిల్లి అనేది సుబ్రహ్మణ్య స్వామి భార్య దేవసేన యొక్క వాహనం.
దేవసేన మాత షష్ఠి దేవి. సంతాన సంరక్షణ స్వరూపం.
షష్ఠీ స్తోత్రం ఇలా చెబుతోంది..
“షష్ఠీ స్తోత్రమిదం బ్రహ్మన్ యః శృణోతి తు వత్సరం
అపుత్రో లభతే పుత్రం వరం సుచిరజీవనం”
పిల్లిని అపశకునంగా భావించడం శాస్త్రసమ్మతం కాదు. ఎదురైతే భయపడకుండా నమస్కారం చేసి ముందుకు వెళ్ళండి.మీ పనులు నిర్విఘ్నంగా జరుగుతాయి. సర్వేజనా సుఖినోభవంతు

**– రఘునాథ శాస్త్రి , ముదిగుబ్బ**

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### తహసీల్దార్ సంజీవరెడ్డి .. ఎస్.ఐ వినోద్ కుమార్..


**దువ్వూరు, అక్టోబర్ 26:**
మోంథా తుఫాను కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ సంజీవరెడ్డి, ఎస్ ఐ వినోద్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా, మరియు వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో రాబోవు మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ఈ గ్రామాల్లోకి వర్షపునీరు వచ్చే ప్రమాదం ఉన్నందున గ్రామస్తులు జాగ్రత్తగా ఉండాలని వారు తెలిపారు. అలాగే మండలంలో అన్ని గ్రామాల ప్రజలకు తెలియజేయడం ఏమనగా పాత ఇళ్ళు, మట్టి మిద్దెలు తడిసి కూలడానికి/పడిపోవడానికి అవకాశమున్నందున అందువల్ల ఏమైనా ప్రమాదం జరగడానికి అవకాశం ఉన్నందున అలాంటి ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు దయచేసి అక్కడ నుండి ఖాళీ చేసి మీకు దగ్గరలోని సురక్షితమైన ప్రదేశంలో/ఇళ్లలో ఉండాలని విజ్ఞప్తి చేశారు అలాగే ఇళ్ల దగ్గర కానీ, పొలాల దగ్గర కానీ తడి చేతులతో లేక తడి బట్టలతో కరెంటు ఆన్ చేయడం ప్రమాదకరం. అలాగే ఎక్కడైనా వంకలు వాగులు దాటేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. వర్షం పడే సమయంలో ఎవరు అనవసర ప్రయాణాలు చేయవద్దు. ముఖ్యంగా చిన్న పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఏమైనా పోలీసు సహాయార్థం కోసం ఈ నెంబర్ కు 9121100622 ఫోన్ చేయాలని ఎస్సై వినోద్ కుమార్ కోరారు .



# ప్రవీణ్‌వి పసలేని మాటలు

### వైసీపీ పట్టణ అధ్యక్షులు వంశీధర్ రెడ్డి ..

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 26 :**
: ప్రొద్దుటూరు టిడిపి మాజీ ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డివి పసలేని మాటలని పట్టణ వైసీపీ అధ్యక్షులు బుూభూమిరెడ్డి వంశీధర్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక దొరసానిపల్లెలోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రవీణ్ కుమార్ రెడ్డిది బేస్ లెస్ వాయిస్ అని, అతని మాట అంటే టిడిపి అధిష్టానానికి, ప్రొద్దుటూరు టిడిపి శ్రేణులకు, ప్రజలకు కూడా విశ్వాసం లేదని, అందుకే ఆయన గతంలో ఎమ్మెల్యే టికెట్ కోల్పోయారని, పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎటువంటి కార్పొరేషన్ ఛైర్మన్ పదవి దక్కలేదని, చివరికి ప్రొద్దుటూరు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పదవిని కూడా అద్దుకోలేక పోయారని ఆయన విమర్శించారు. గతంలో గోవా గవర్నర్ గా టిడిపి సీనియర్ నాయకులు అశోక్ గజపతి రాజు నియమితులైన సమయంలో టిడిపి నుండి కేంద్రం లో మంత్రులుగా నియమితులైన అభినందించని ప్రవీణ్ కేవలం అశోక్ గజపతి రాజును ప్రత్యేకంగా అభినందించేందుకు కారణం గోవాలో వారి కాసినో వ్యాపారాలకు ఇబ్బంది లేకుండా వుండాలని అని ఆయన వివరించారు. గతంలో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, తాను, వరదరాజులరెడ్డి ఎన్నటికి రాజకీయ ప్రత్యర్థులమే అన్నారని,
మహర్షి స్కూల్ విషయంలో వారి మధ్య చీకటి ఒప్పందం వుంటే ఏ విధంగా అధికారంలో వుంటే ఆ భూముల రిజిస్ట్రేషన్ ఆపడం, ప్రతిపక్షంలో ఆ భూములను ప్రజలను కొన రాదని చెబుతారని ప్రశ్నించారు. అదేవిధంగా తాము ఈ విషయమై ఫిల్ వేశామని స్పష్టం చేశారు. అదేవిధంగా ఎగ్జిబిషన్ విషయంలో తాము ప్రతిపక్ష పాత్ర, మున్సిపల్ కౌన్సిల్ విధి సమర్థవంతంగా నిర్వహించామని, ఛైర్మన్ భీముని పల్లె లక్ష్మీదేవి పేరు మీద హైకోర్టులో పిటిషన్ వేసి ఎగ్జిబిషన్ ద్వారా మున్సిపాలిటీ కి రావాల్సిన ఆదాయం పై పోరాడి దాదాపు 1.36 కోట్ల రూపాయలు చెల్లించేలా చేశామని, అధిక ధరలకు నిర్వహణ పై కూడా విచారణ జరుగుతోందని తెలిపారు. ఇకనైనా ఇటువంటి చవకబారు విమర్శలు మాని వచ్చే మున్సిపల్ ఎన్నికలలో కౌన్సిలర్ టికెట్ ఐనా ప్రవీణ్ సాధించాలని ఆయన ఎద్దేవా చేశారు.


మాట్లాడుతున్న పట్టణ వైసీపీ అధ్యక్షుడు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి


గడియారం పురస్కారం అందుకుంటున్న యువ రచయిత పరిమి శ్రీరామనాథ్

## జీవాతువుకు గడియారం పురస్కారం

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 26:**
యువకవి పరిమి శ్రీరామనాథ్ రచించిన జీవాతువు కావ్యానికి మహాకవి గడియారం వెంకట శేష శాస్త్రి 44వ సాహిత్య పురస్కారం ప్రదానం చేశారు. ఆదివారం స్థానిక అరబిందో ఇంటిగ్రల్ స్కూల్ లో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ కవి ఏ.సి.దస్తగిరి మాట్లాడుతూ పరిమి శ్రీరామనాథ్ చిన్న వయస్సులోనే కావ్యాన్ని రచించడం గొప్ప విషయం అని కొనియాడారు. ఆయన జీవాతువు కావ్యాన్ని ఆకట్టుకునేలా రచించారని అన్నారు. గడియారం వెంకట శేష శాస్త్రి గొప్ప కవి అని, ఆయన రచించిన శివభారతం కావ్యం ఎంత ప్రసిద్ధి చెందిందని, ఆ కావ్యంలో చత్రపతి శివాజీ గురించి హృదయాన్ని హత్తుకునేలా రచించారని వివరించారు. రచయిత కొమ్మిశెట్టి మోహన్ మాట్లాడుతూ పరిమి శ్రీరామనాథ్ సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా పనిచేస్తూ రచనా రంగంపై ఆసక్తిని కన పరచడం హర్షణీయమన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని మంచి రచనలు చేయాలని ఆకాంక్షించారు. అవార్డు గ్రహీత పరిమి శ్రీరామనాథ్ మాట్లాడుతూ తనకు గడియారం పురస్కారం లభించడం సంతోషకరమన్నారు. ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో రచనా సాహిత్య వేదిక ఉపాధ్యక్షులు జి.వి.శేష శర్మ, అధ్యక్షుడు విహారి, ప్రధాన కార్యదర్శి భూతపూరి గోపాలకృష్ణ శాస్త్రీ, రచయిత జింకా సుబ్రహ్మణ్యం, మూలే రామమునిరెడ్డి, గజ్జల వెంకటేశ్వర రెడ్డి, సాహిత్యాభిమానులు, గడియారం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మెంతా తుఫాను సహాయ కార్యక్రమాల్లో పాల్గొనండి

### యుటిఎఫ్ శ్రేణులకు, ఉపాధ్యాయులకు యుటిఎఫ్ జిల్లా శాఖ పిలుపు..


**బద్వేల్, అక్టోబర్ 26:**
మెంతా తుఫాను తీవ్ర రూపం దాల్చినున్నదనే వాతావరణ శాఖ, ప్రభుత్వ హెచ్చరికల నేపథ్యంలో తుఫాను ప్రభావిత ప్రాంతాలలో ప్రజలకు అవసరమైన సహకారం అందించేందుకు యుటిఎఫ్ శ్రేణులు, ఉపాధ్యాయులు సిద్ధమవాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్ పాలెం మహేష్ బాబులు కోరారు. తుఫాను సహాయ కార్యక్రమాల్లో పాలుపంచుకొని, ప్రజలకు అండగా నిలవాలని కోరుతూ ఆదివారం సాయంత్రం కడపలోని యుటిఎఫ్ భవన్లో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావం తీవ్ర రూపం దాల్చి మెంతా తుఫానుగా మారిన నేపథ్యంలో రానున్న రెండు రోజులపాటు జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన జారీ చేసినందువల్ల అధికారులతో పాటు, యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు ప్రజలకు నష్టం వాటిల్లకుండా సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. భారీ వర్షాలు, తీవ్ర గాలుల వల్ల గ్రామాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యే అవకాశం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలను, విద్యార్థులను చైతన్యపరచి తుఫాను ప్రభావానికి గురికాకుండా కృషి చేయాలన్నారు. నిరాధారులైన వారికి పాఠశాలల్లో వసతి కల్పించాలని, ప్రభుత్వ అధికారుల సహకారం తీసుకొని మంచినీరు, భోజనం తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. విద్యార్థులు చెరువులు, కుంటలు, వాగుల వద్దకు వెళ్లకుండా నిరోధించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మెంతా తుఫాను తీవ్రత నేపథ్యంలో ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగకుండా చైతన్యం కలిగిన ఉపాధ్యాయ సంఘం నాయకులుగా, ఉపాధ్యాయులుగా ప్రజలకు సహకారం అందించేందుకు ముందుకు రావాలని వారు కోరారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శి ఎస్.ఎజాస్ అహ్మద్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్, జిల్లా సీనియర్ నాయకులు పి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు

## అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభా అవార్డు - 2025కు డా.అమృత్ కుమార్ లక్కినేని ఎంపిక

**బద్వేల్, అక్టోబర్ 26:**
బద్వేల్ మండలం కొత్తచెరువు గ్రామానికి చెందిన డా. అమృత్ కుమార్ లక్కినేని డా. అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభా అవార్డు - 2025కు ఎంపికయ్యారు. దక్షిణాది రాష్ట్రాల ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్, మాజీ రాష్ట్రపతి డా. ఏపీజే అబ్దుల్ కలాం జయంత సందర్భంగా ఈ అవార్డు ను ప్రకటించారు.విద్యా, ఆరోగ్య మరియు సామాజిక రంగలో, అయన చేసిన విశిష్ట సేవలకు గాను మరియు ప్రతిభ గల పేద విద్యార్థులకు అయన అందిస్తున్న స్వీయ ఆర్థిక ప్రోత్సాహకాలను గుర్తించి నిర్వాహకులు ఈ అవార్డుకు ఆయన్ను ఎంపిక చేసారు.ప్రస్తుతం హైదరాబాద్ లో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం లో శాఖ అధిపతి గా మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న ఆయన గత%శీ%లో తన పదవికి రాజీనామా చేసి 2009 లో జరిగిన సాధారణ అసెంబ్లీ ఎన్నికలల్లో బద్వేల్ అసెంబ్లీ నియోజక వర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్తిగా పోటీ చేసి ఓటమి పాలయ్యాడు. వివిధ రంగాల్లో అయన చేసిన కృషికి గాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రెసిడెన్సియల్ గౌరవ సామాజిక సేవ అవార్డు మరియు భారత ప్రధాని నరేంద్రమోడీ జాతీయ ఐక్యతా అవార్డులను, 2025 - జులై నెలలో కేంద్ర మంత్రివర్యులు డా. జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా అందికున్నారు.ఈ అక్టోబర్ నెల 26 వ తేదీ ఆదివారం, గుంటూరు కలెక్టర్ ఆఫీస్ ప్రాంగణం లోని రెవిన్యూ కళ్యాణ మండపం లో జరుగుతున్న %భ్రాజీ% అబ్దుల్ కలాం జన్మదిన ఉత్సవాల సందర్భంగా ఈ జాతీయ అవార్డు ను అందుకోనున్నారు.



# సగిలేరులో కాలుజారి వ్యక్తి గల్లంతు

**అట్లూరు, అక్టోబర్ 26:**
సగిలేరులో కాలుజారి వ్యక్తి గల్లంతయ్యాడు. గల్లంతైన వ్యక్తిని బోడిశెట్టిపల్లె గ్రామానికి చెందిన ప్రభాకర్(50)గు గుర్తించారు. ముత్తుకూరు గ్రామంలో వృద్ధురాలు ఆదివారం చనిపోవడంతో అంతిమయాత్రకు డప్పు వాయించేందుకు పిలిపించగా కార్యక్రమం అనంతరం కాళ్లు కడుక్కునేందుకు సగిలేరులో దిగగా కాలు జారి నదిలో పడిపోయాడు. పోలీసుల కథనం మేరకు ముత్తుకూరు గ్రామానికి ప్రభాకర్ సగిలేరు నదిలో కాలి జారి పడిపోయాడు. సగిలేరులో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో కొట్టుకుపోయాడు. దీంతో ప్రభాకర్ కోసం 2 బోట్లు, మత్స్యకారలు, ఫైర్ సిబ్బంది సహాయంతో బద్వేల్ రూరల్ సీఐ కృష్ణయ్య ఆదేశాల మేరకు అట్లూరు ఎస్సై రామకృష్ణ గాలింపుచర్యలు చేపట్టారు. సాయంత్రానికి చీకటి పడటంతో సోమవారం గాలింపు చర్యలు కొనసాగించనున్నట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. మృతుడు ప్రభాకర్‌కి ఐదు మంది కుమార్తెలు ఉన్నారు. అందులో ఇద్దరికి వివాహం అయింది. కాగా ముగ్గురికి వివాహం కానట్లు కుటుంబ సభ్యులు తెలిపారు బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ రామకృష్ణ కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ రూరల్ సీఐ కృష్ణయ్య, తాసిల్దార్ సుబ్బలక్షమ్మ, హెడ్ కానిస్టేబుల్ పుల్లయ్య,ఆర్ఐ రమణ, వీఆర్వోలు దొరబాబు, సుబ్బన్న, మండల నాయకులు అమర్నాథ్ రెడ్డి, మండల ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య,పొన్నవోలు బ్రహ్మానందరెడ్డి, పొన్నవోలు సాంబశివారెడ్డి,శ్యామయ్య,మట్లి ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


భార్యా పిల్లలతో ప్రభాకర్ (పాతచిత్రం)


అట్లూరు మండలం ముత్తుకూరు గ్రామ సమీపంలో సగిలేరులో వ్యక్తి కోసం గాలింపుచర్యలు చేపట్టిన అధికారులు. ప్రభాకర్ బంధువులతో మాట్లాడుతున్న దృశ్యం

# ఆలయాల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

### రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి..

**సంగం(ఏఎస్‌పేట) అక్టోబర్ 26:**
రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ఆధ్యాత్మికత, ధార్మిక చింతన, సనాతన ధర్మ పరిరక్షణకు చిత్తశుద్ధితో తమ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం అనుముసముద్రంపేట మండలంలోని కావలి ఎడవల్లి గ్రామంలో శ్రీ కోదండ రామాలయం భూమి పూజ, పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి ఆనం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేశారు. తొలుత 51 లక్షల జల్జీవన్ మిషన్ నిధులతో నిర్మించనున్న వాటర్ ట్యాంకు శంకుస్థాపన చేశారు. 31లక్షలతో సిమెంట్ రోడ్లకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేశారు. అనంతరం భక్తులందరితో కలసి రూ. 1.50 కోట్ల తో శ్రీ కోదండ రామాలయం నిర్మాణానికి శాస్త్రోక్తంగా నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు తనపై నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతను సమర్థవంతంగా నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల అభివృద్ధి, పునర్నిర్మాణ పనులకు కోట్లాది రూపాయల నిధులను ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వం దృష్టిలో సుమారు 27 వేల ఆలయాలు ఉన్నాయని, ప్రతి ఆలయంలో కూడా భగవంతుని ఆరాధన, ధూప దీప నైవేద్యాలు సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టామన్నారు.

గ్రామ దేవతల ఆలయాల అభివృద్ధికి నిధులు..

రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఆత్మకూరు నియోజకవర్గంలో గ్రామ దేవతల ఆలయాల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఒక్కొక్క ఆలయానికి రూ. 5 లక్షలు చొప్పున ఆత్మకూరు నియోజకవర్గంలో 77 గ్రామాలకు రూ. 3.85 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు మంత్రి చెప్పారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 17 ఆలయాల పునర్నిర్మాణ పనులు మొదలు పెట్టినట్లు చెప్పారు. నియోజకవర్గంలో 59 ఆలయాలకు ధూప దీప నైవేద్యం కింద ప్రతి ఆలయానికి రూ. 10వేలు ఆలయ అర్చకుని ఖాతాకు జమ చేస్తున్నట్లు చెప్పారు. టిటిడి శ్రీవాణి నిధులతో గ్రామాల్లో నూతన ఆలయాల నిర్మాణాలు చేపడుతున్నట్లు చెప్పారు.

అడవుల్లో, కొండల్లో ఉన్న ఆలయాలను కూడా కాపాడుకోవాలని లక్ష్యంతో ఆ ఆలయాల అభివృద్ధికి కూడా కృషి చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. శ్రీశైలం అడవుల్లో ఉన్న మల్లికార్జున స్వామి ఆలయం నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, కమలాపురం నియోజకవర్గంలోని పుష్పగిరి వద్ద పెన్నా నది ఒడ్డున ఉన్న ఎంతో విశిష్టత గల శివ కేశవుల ఆలయ అభివృద్ధికి చర్యలు చేపట్టామని చెప్పారు. కొండల్లో ఇప్పటివరకు చెంచులు, గిరిజనులు ఆలయాలను కాపాడుకుంటూ వచ్చారని, ఇకనుంచి ప్రభుత్వమే ఆ ఆలయాల బాధ్యతను కూడా తీసుకుంటుందని మంత్రి ఆనం స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ సనాతన ధర్మాన్ని కాపాడటానికి, హిందు మత పరిరక్షణకు, ఆధ్యాత్మికత, భగవంతుని ఆశీస్సులు ప్రతి కుటుంబానికి అందించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధి, పునర్నిర్మాణానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు మంత్రి ఆనం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో పావని, పలువురు మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


భూమి పూజ చేస్తున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి


మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి స్వాగతం పలుకుతున్న అర్చకులు

# తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి

### మంత్రి ఆనం రామనారాయణరెడ్డి..

**సంగం, అక్టోబర్ 26.**
తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో అధికార యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశించారు. ఆదివారం ఉదయం సంగం మండల కేంద్రంలో మంత్రి తుఫాన్ హెచ్చరికలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. పెన్నా నది పరివాహక మండలాలైన చేజర్ల, అనంతసాగరం, సంగం మండలాల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బీరాపేరు, బొగ్గేరు, పెన్నా నది సమీప మండలాల గ్రామాల్లోని సచివాలయాల్లో ముందస్తుగా రేషన్ సరుకులు సిద్ధంగా ఉంచుకోవాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ఎటువంటి ముప్పునైన ఎదుర్కొనేందుకు రెవెన్యూ, పోలీసు యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి గ్రామంలో కూడా వీఆర్వోలు అందుబాటులో ఉండేలా ఆదేశాలు ఇవ్వాలని ఆర్డీవోను ఆదేశించారు. రాకపోకలు స్తంభించే వీర్ల గుడిపాడు గ్రామంపై ప్రత్యేక దృష్టి పెట్టి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ముందస్తుగా బోట్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులను జాగ్రత్తగా చూసుకోవాలని ప్రిన్సిపాల్స్‌కు సూచించారు


మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

# నేడు బస్సు ప్రమాద కుటుంబం అంత్యక్రియలు

### వింజమూరు మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి

**ఉదయగిరి(వింజమూరు) అక్టోబర్ 26:**

కర్నూలు వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన గొల్లవారిపల్లె గ్రామానికి చెందిన గోల్ల రమేష్ ఆయన భార్య అనూష , కుమారుడు శశాంక్, కుమార్తె మన్విత అంత్యక్రియలు సోమవారం ఉదయం 8 గంటలకు స్వగ్రామంలో నిర్వహించనున్నట్లు వింజమూరు మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొంటారని తెలిపారు. అన్ని మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

# నేడు పాఠశాలు, జూనియర్ కళాశాలకు సెలవు

### జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా..

**నెల్లూరు, అక్టోబర్ 26 :**
బంగాళాఖాతంలో ఏర్పడిన 'మోంతా' తుఫాను నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున (సోమవారం అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలు, అంగన్వాడీ పాఠశాలలకు, అలాగే అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, జూనియర్ కళాశాలకు సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్తర్వులను అన్ని రకాల పాఠశాలలు,జూనియర్ కళాశాలల యాజమాన్యాలు విధిగా అమలుచేయాలని కలెక్టర్ ఆదేశించారు.


పునరావస కేంద్రంలో ఉన్న వారితో మాట్లాడుతున్న జెసి ఎం వెంకటేశ్వర్లు

# పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం

### ప్రారంభించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి..

**సంగం, అక్టోబర్ 26:**
రక్తదానం ప్రాణదానంతో సమానమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం సంగం మండల కేంద్రంలో పోలీసుల అమరవీరుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా పోలీసులు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ సమాజ సేవలో భాగంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన ఆత్మకూరు డివిజన్ పోలీసులను ప్రత్యేకంగా అభినందించారు. అత్యవసర సమయాల్లో ప్రజల ప్రాణాలను కాపాడే శక్తి ఒక్క రక్తదానికి మాత్రమే ఉందని, ప్రతి ఒక్కరు కూడా స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రజల ప్రాణాలను కాపాడే ప్రాణదాతలుగా నిలవాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు డిఎస్పి వేణుగోపాల్, ఆర్డీవో పావని, ఆత్మకూర్ డివిజన్ పోలీసులు, స్థానిక తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ వాహనా శ్రీనివాసులు రెడ్డి. సొసైటీ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్. జెండా దిబ్బ గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు నరేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.


రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ఆనం.


రక్తదాన శిబిరంలో సంఘం ఎస్సై రాజేష్ రక్తదానం చేస్తున్న దృశ్యం.

# పోలీసుల త్యాగాల స్ఫూర్తిగా రక్తదాన శిబిరం

### పోలీసు అమర వీరులకు నివాళులు.. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ..

**నెల్లూరు, అక్టోబర్ 26:**
సమాజ రక్షణలో ప్రాణాలర్పించిన పోలీసు అమర వీరులకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఘన నివాళులు అర్పించారు.పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కోవూరు పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని శాంతి భద్రతల రక్షణలో అశువులు బాసిన పోలీసుల త్యాగాలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఒక యూనిట్ రక్తంతో ముగ్గురి ప్రాణాలను రక్షించగలమనే సత్యాన్ని మనందరం గుర్తుంచుకోవాలన్నారు.?రక్తదానం చేసేందుకు కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా ముందుకు వచ్చిన యువతను ఆమె అభినందించారు. పోలీసు అమరవీరుల సంస్మరణార్థం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.
రక్తదానం చేస్తున్న ప్రతి రక్తదాత ఒక ప్రాణదాతగా ఆమె అభివర్ణించారు. రక్తదానం అనేది యాక్సిడెంట్, ప్రసూతి లాంటి సందర్భాలలో ఎక్కడో ఆసుపత్రిలో ప్రాణాపాయ పరిస్థితిలో వున్న వ్యక్తికి ప్రాణం పొసే మహత్తర కార్యమన్నారు. సేవా భావంతో రక్తదానం చేస్తున్న రక్తదాతలు మరెందరికో ప్రేరణ కావాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆకాంశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూమర్ డిఎస్పి ఘట్టమనేని శ్రీనివాసరావు, కోవూరు, కొడవలూరు, బుచ్చిరెడ్డి పాళెం సర్కిల్ సి ఐ లు సుధాకర్ రెడ్డి, సురేంద్రబాబు, శ్రీనివాసులు రెడ్డితో పాటు కోవూరు నియోజకవర్గ పరిధిలోని 5 పోలీస్ స్టేషన్ల సిబ్బంది మరియి పెన్నాడెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, కోవూరు మండల టిడిపి అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి,టిడిపి సీనియర్ నాయకులు ఇంతా మల్లారెడ్డి,జెట్టి మదన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న కోవూరు సీఐ సుధాకర్ రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

# పాత తుఫాన్ షెల్టర్ ఆకస్మిక తనిఖీ

### జాయింట్ కలెక్టర్ ఎం.వెంకటేశ్వర్లు..

**నెల్లూరు, అక్టోబర్ 26:**
ఆదివారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం .వెంకటేశ్వర్లు ఉలవపాడు మండలం, జివిఆర్ కాలనీ, మన్నేటికోట( ఎస్టీ కాలనీలో )ఉన్న పాత తుఫాను షెల్టర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందులో సుమారుగా ముందస్తు చర్యల్లో భాగంగా పునరావాస కార్యక్రమాలు ఏర్పాటులో భాగంగా ముందస్తుగా 30 కుటుంబాలకు చెందిన వంద మందిని పునరావాస కేంద్రాల్లో ఉంచారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ పునరావాస కేంద్రంలో ఉన్న వారితో మాట్లాడుతూ వసతులు సరిగ్గా ఉన్నాయా, భోజనము, మంచినీరు అందుతుందా లేదా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రాథమిక చికిత్స కేంద్రం ఏర్పాటు చేసిన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. మూడు షిఫ్టులో సిబ్బంది ఉంటున్నారా తక్షణమే వైద్య సేవలు అందించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశి, మండల రెవెన్యూ అధికారి మరియు మన్నేటికోట సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంగం ఆనకట్ట వద్ద వరద నీటిని పరిశీలించిన అధికార యంత్రాంగం

సంగం అక్టోబర్ 26.
సంగం పెన్నా బ్యారేజి ను,బీరాపేరు వాగును పరిశీలించిన ఆర్డీఓ పావని,డీఎస్పీ వేణుగోపాల్, సీఐ వేమారెడ్డి,తహసీల్దార్ సోమ్లా నాయక్, ఎస్సై రాజేష్. పరిశీలించటం జరిగింది. ఆదివారం ఈ అధికార యంత్రాంగం పరిశీలించడం జరిగింది. వరద ప్రవాహం పై సంబంధిత ఇరిగేషన్ అధికారులను వివరాలడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులు గంట గంటకి వరద ప్రవాహం వివరాలు జిల్లా అధికార యంత్రాంగానికి సమాచారంవరద ప్రవాహం వివరాలు జిల్లా అధికార యంత్రాంగానికి ఇస్తున్నామని అధికారులు వెల్లడించారు. వరద ప్రవాహం వల్ల ప్రజలు నష్టపోకూడదని ముందు జాగ్రత్త చర్య అధికార యంత్రాంగం చేపట్టి ఉన్నారని ఈ సందర్భంగా ఆర్డీవో వెల్లడించారు. అనంతరం అక్కడ నుండి ఆమె సంఘం మండలానికి చెందిన వీర్లగుడిపాడు గ్రామపంచాయతీకి వెళ్లారు. అక్కడ గ్రామంలోకి వెళ్లాలంటే వాహనాల ద్వారా వెళ్లాల్సిన పరిస్థితి గమనించిన ఆర్డీవో ఒక ట్రాక్టర్ సహాయముతో అధికారులు గ్రామంలోకి వెళ్లారు.


వేర్లగుడిపాడుకు పోయేందుకు ట్రాక్టర్లో వెళుతున్న ఆర్డిఓ డిఎస్పి


వరద నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో పావని

# కాకర్ల ట్రస్ట్ ఆధ్వర్యంలో గౌతమి జయంతి వేడుకలు

### అన్నదానం..

**ఉదయగిరి(కలిగిరి), అక్టోబర్ 26 :**
అట్లాంటా వాస్తవ్యులు మిక్కిలినేని గౌతమి జయంతిని పురస్కరించుకుని ఆమె జ్ఞాపకార్థంగా కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉదయగిరి పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్, కలిగిరి పట్టణంలోని ఎం.ఆర్.ఓ కార్యాలయం సమీపంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సామాజిక సేవా స్ఫూర్తిలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పెద్ద సంఖ్యలో ప్రజలు, స్థానికులు, మహిళలు, పిల్లలు పాల్గొని భోజనం స్వీకరించారు. కీఎఎశేఎఎ మిక్కిలినేని గౌతమి జయంతి మహోత్సవానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కాకర్ల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఆయన స్వయంగా ప్రజలకు భోజనం వడ్డించి కలసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువలను పెంపొందిస్తాయి. మిక్కిలినేని గౌతమి జ్ఞాపకార్థం లాంటి సేవలు నిర్వహించడం ఎంతో ప్రశంసనీయమైన విషయం, అని తెలిపారు. కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ నిరంతరం ప్రజలకు సేవ చేస్తూ,విద్య, వైద్యం వంటి రంగాల్లో అనేక కార్యక్రమాలు చేపడుతున్నందుకు ఎంతో ఆత్మ సంతృప్తి కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు, మండల కన్వీనర్ లు బయన్న, నర్సారెడ్డి, మధు, నాయకులు రియాజ్, బొజ్జ నరసింహులు, రాజా, జల్సా యాదవ్, మద్దసాని వెంకటేశ్వరరావు, వెంగప్ప నాయుడు,సొసైటీ అధ్యక్షులు కదిరి రంగారావు, శ్రీనివాసులు,స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ మండలాల నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.



మిక్కిలినేని గౌతమి జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కాకర్ల



ఉదయగిరి, కలిగిరి పట్టణాల్లో అన్నదాన శిబిరాలు నిర్వహించిన దృశ్యం
ప్రజలతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్

# కృష్ణపట్నంలో కొనసాగుతున్న 1వ నంబర్ హెూచ్చరిక

**నెల్లూరు, అక్టోబర్ 26:**
బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండం గా మారి, ప్రస్తుతం మెంథా తుఫాన్ గా మారడంతో రాష్ట్రంలోని తీర ప్రాంత జిల్లాలో భారీ వర్షాలు ఈదురుగాలించే ప్రమాదం ఉందని అధికారులు తెలిపారు. మత్స్యకారులు సముద్రం అల్లకల్లోలంగా ఉన్నందున వేటకు వెళ్ళరాదని ముందస్తు చర్యగా ఒకటవ నంబర్ ప్రమాద హెచ్చరికను కృష్ణపట్నం పోర్టులో వేయడం జరిగిందని మత్స్యశాఖ అధికారులు తెలిపారు. ఈనెల 27 28 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఇప్పటికే జిల్లా కేంద్రం నుండి మండల స్థాయి అధికారులకు ఆదేశాలు అందడం జరిగింది. అలాగే ఇప్పటికే తీరం వెంబడి పైనాపురం, నేలటూరు, కృష్ణపట్నం, దొరువుల పాలెం పంచాయతీలలో ని మత్స్యకారులను తమ బోట్లను వలెను సురక్షిత ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకోవాలని కృష్ణపట్నం ఎస్ఐ శ్రీనివాసులు రెడ్డి హెచ్చరించారు. అలాగే భారీ వర్షాలు కారణంగా సురక్షిత ప్రాంతాలకు అవసరమైతే తరలిస్తే వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉండాలని వారికి తెలిపారు.


అల్లకల్లోలంగా మారిన సముద్రం


సోలార్ ప్లాంట్‌ను సందర్శించిన విద్యార్థినీ విద్యార్థులు

## ఉపాధి వృత్తులపై విద్యార్థులకు అవగాహన

**రామకుప్పం, అక్టోబర్ 26:**
విద్యార్థి దశలోనే ఉపాధి వృత్తులపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని విజలాపురం జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు శివకుమార్ తెలిపారు. ఆదివారం 9 ,10 వ తరగతి విద్యార్థిని, విద్యార్థులను శాంతిపురం మండలంలోని గుంజాళ్లపల్లి దానియ సోలార్ పవర్ ప్లాంట్, తులసి లోని ఖుషి మిల్క్ డైరీ, శాంతిపురంలో టీవీఎస్ షోరూంలను సందర్శించి ఉపాధి వృత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరీష్, వివేకానంద, రమేష్, స్కూల్ చైర్మన్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.


వెంకటేశప్ప మృతికి నివాళులర్పిస్తున్న కూటమి నేతలు

## టిడిపి సీనియర్ నేత మృతికి నివాళులు

**రామకుప్పం, అక్టోబర్ 26:**
మండలంలోని బందార్లపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నేత పద్మనాభం తండ్రి వెంకటేశప్ప అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం సమాచారం తెలుసుకున్న కూటమి నేతలు ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యంగ ఉండాలని తమ ప్రకాడ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల మాజీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, నేతలు ముని రెడ్డి, పెరుమాళ్, శ్రీనాథ్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, పద్మనాభ రెడ్డి, కోదండ రెడ్డి, సుబ్రహ్మణ్యం, మురళీమోహన్, ఆనందప్ప తదితరులు పాల్గొన్నారు.

## నేటి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తరలిరండి

*ఎంఆర్‌పిఎస్ నాయకులు శ్రీనివాస్..*

**రొళ్ల, అక్టోబర్ 26 :**
మడకశిర నియోజకవర్గంలోని రొళ్ల మండలం రత్నగిరి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ, మడకశిర మునిసిపాలిటీ పరిధిలోని బేగార్లపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా దళిత



నాయకులు అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఏపీ ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

## అంబేద్కర్ , జగజీవన్ రామ్ విగ్రహావిష్కరణకు తరలిరండ

### ఆటోలో ప్రచారం..

**అమరాపురం అక్టోబర్ 26.**
ఎ సోమవారం మడకశిర పట్టణ పరిధిలో ని బేగార్లపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్ గార్ల విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 18 మంది శాసనసభ్యులు, మరియు పార్లమెంట్ సభ్యులు హాజరవుతున్న కారణంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసే ప్రక్రియలో భాగంగా మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మరియు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి హాజరవుతారు. ఈ సందర్భంగా, మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, క్లస్టర్ కో కన్వీనర్ చెన్నప్ప, గురు సిద్ధప్ప ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన ఆటోలో ప్రచారం నిర్వహించారు. రేపు మడకశిర పట్టణంలోని బేగార్లపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు బాబు జగజ్జీవన్ రామ్ గార్ల విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తప్పని సరిగా అందరూ హాజరు కావాలని కోరారు.


గ్రామ గ్రామాన ఆటోలో ప్రచారం చేస్తున్న దృశ్యం

# మైదాన ప్రాంత గిరిజనులకు అన్యాయం

### రాజకీయ రిజర్వేషన్, అసెంబ్లీలో ప్రాతినిధ్యం కల్పించాలి.. జీపీఎస్ అధ్యక్షుడు, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్ ..

**మదనపల్లె, అక్టోబరు 26:**
కేంద్ర, రాష్ట్ర రాజకీయ పార్టీలు గిరిజనులపై చిన్నచూపు తగదు. గిరిజనులను వేర్వేరుగా చూస్తూ.. రిజర్వేషన్ ఇవ్వడం అన్యాయం. రాష్ట్రంలో ఏజెన్సీ, మైదాన ప్రాంతాలను కలుపుకుని గిరిజనులకు న్యాయం చేస్తూ.. అన్ని రాజకీయ పార్టీలు రిజర్వేషన్ పాటు అసెంబ్లీలో ప్రాతినిధ్యం కల్పించాలని గిరిజన పోరాట సమాఖ్య (జీపీఎస్) జాతీయ అధ్యక్షుడు, ఏపీ మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్ డిమాండ్ చేశారు. అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణం జిడ్డు క్రిష్ణమూర్తి మున్సిపల్ టౌన్‌హాల్‌లో వివిధ గిరిజన సంఘాల ముఖ్య నాయకులతో, మేధావులతో గిరిజన ప్రజా చైతన్య యాత్ర రౌండ్ టేబుల్ సమావేశం జీపీఎస్ అధ్యక్షుడు వడిత్యాశంకరనాయక్ అధ్యక్షతన నిర్వహించారు. గిరిజన హక్కుల పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని, ఎస్టీ జాబితాలోకి ఇతర కులాలను చేరిస్తే ఊరుకునేదే లేదని వక్తలు హెచ్చరికలు చేస్తూ.. రౌండ్ టేబుల్ సమావేశంలో గిరిజన సంఘాల నేతలు తీర్మానం చేశారు. గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ మాట్లాడారు. మైదాన ప్రాంత గిరిజనులకు అన్యాయం జరుగుతోందని, గిరిజనులకు అసెంబ్లీలో ప్రాతినిధ్యం కల్పించాలని అన్నారు. రాష్ట్రంలోని మైదాన ప్రాంత గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించి, గిరిజన హక్కుల పరిరక్షణకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు కావస్తున్న నేటికీ రాష్ట్రంలోని లక్షలాదిమంది గిరిజనులకు కనీసం కూడు, గూడు, నీడ లేక పరితపిస్తున్నారని, ఇప్పటికీ చాలామంది గిరిజనులకు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు లేక దుర్భరమైన జీవితాలు జీవిస్తున్నారని అన్నారు. నేటికి ఆధార్ కార్డు లేకపోవడం వల్ల ప్రభుత్వ సంక్షేమ ఫలాలకు దూరం అవుతున్నారని చెప్పుకొచ్చారు. అంతేకాకుండా గిరిజన జాతీ అభివృద్ధికి ప్రతి ఏటా ప్రభుత్వాలు కేటాయించే కోట్లాది రూపాయలు నిధులను ప్రజాప్రతినిధుల స్వార్థంకోసం పక్కదోవ పట్టిస్తున్నారని ఆరోపణలు చేశారు. ఆ నిధులు దారి మళ్లించకుండా వినియోగించబడాలంటే చట్టసభలలో గిరిజనుల తరపున ప్రాతినిత్యం వహించే వ్యక్తి ఉండాలన్నారు. అందుకొరకై మన హక్కుల సంరక్షణ కొరకై సంఘటితంగా మనమంతా కలిసికట్టుగా ఐక్యమత్యంతో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఎస్టీలో ప్రధానంగా సుగాలి, చెంచు, ఎరుకల, యానాది నక్కల ఇలా అనేక జాతులు ఉన్నారన్నారు వీరందరికీ సరైన సమాన ప్రాతినిధ్యం లేదన్నారు. రాష్ట్రంలోని గిరిజనులకు రాజకీయంగా మన్యం ప్రాంతాలకు పరిమితం చేయటం వలన మైదాన ప్రాంత గిరిజనులకు గత 58 సంవత్సరాలుగా జరగవలసిన అన్యాయం భారీగా జరిగిపోయిందన్నారు. ఇకనైనా మేలుకొని మన హక్కులను కాపాడుకునేందుకు కృషి చేయాలన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా ఎస్టీ జాబితాలోకి ఇతర కులాలను చేర్చే ప్రతిపాదనను తీసుకురావటం బాధాకరం అన్నారు. అభివృద్ధికి నోచక ఇప్పటికీ దిక్కులేని స్థితిలో గిరిజన ప్రజానీకం జీవిస్తున్నారనే విషయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రహించాలన్నారు.


రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు వడిత్యా శంకరనాయక్

1962 నుండి 67 వరకు చట్టసభలకు నిర్వహించిన ఎన్నికల్లో జిల్లాలను ఒక యూనిట్గా తీసుకొని రిజర్వేషన్ అందించడం వలన మైదాన ప్రాంతాల్లో అప్పటి ఎన్నికల్లో పాల్గొనే అవకాశం ఉండేది. మైదాన ప్రాంతాల్లో కదిరి, కావలి, మాచర్ల, జగ్గయ్యపేట నాలుగు అసెంబ్లీ స్థానాలకు రిజర్వేషన్ కల్పించి చట్టసభలో ప్రాతినిధ్యం వహించారు. కానీ 1967లో ప్రభుత్వ పాలన విధానాల్లో జరిగిన మార్పుల వలన జిల్లా యూనిట్ తీసుకోకుండా.. రాష్ట్ర యూనిట్‌గా తీసుకోవడం వలన ఏజెన్సీ ప్రాంతాలకి మాత్రమే గిరిజన రిజర్వేషన్ పరిమితం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలా చేయడంతో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. 2026 సంవత్సరంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలో శాసనసభ స్థానాలు 175 నుంచి 225 పెంపునకు కొత్తగా ఏర్పాటు కానున్న ఆ నియోజకవర్గాలలో రాష్ట్ర జనాభాలో సగ భాగంగా ఉన్న మైదాన ప్రాంత గిరిజనులకు సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాలలో ప్రాతినిత్యం లభించేలా మనమందరం పోరాడవలసిన సమయం ఆసన్నమైందన్నారు. జాతి భవిష్యత్తు కోసం, అభ్యున్నతి కోసం, జాతీ వెలుగు కోసం, ఉద్యమ బాట మొదలుపెట్టి ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమాన్ని ప్రతి గిరిజన ప్రాంతాల్లో చేరేలా ప్రతి ఒక్క గిరిజనుడు కృషి చేయాలన్నారు.అనంతరం రౌండ్ టేబుల్ సమావేశంలో సంఘీభావం తెలిపినారు ప్రజా చైతన్యయాత్ర కార్యక్రమంలో పాల్గొన్న గిరిజన నేతలు విశ్వనాథ్ నాయక్, మునీంద్ర నాయక్, మూడే ప్రసాదనాయక్, లక్ష్మానాయక్, చిన్నరాయుడు, మునుస్వామి, నరసింహనాయక్, మంగునాయక్, సురేంద్రనాయక్, హనుమంతునాయక్, భాస్కర్‌నాయక్, ఎరుకుల రామాంజి, తదితరులు పాల్గొన్నారు.



గిరిజనుల రౌండ్‌టేబుల్ సమావేశంలో ఐక్యతను తెలియజేస్తున్న గిరిజన సంఘాల నేతలు


సీఎం సహాయ నిధి చెక్కు అందజేస్తున్న నేతలు

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

**రామకుప్పం, అక్టోబర్ 26:**
మండలంలోని బందార్లపల్లి పంచాయతీ గోవిందరాజుపురం గ్రామానికి చెందిన వెంకటేష్ కు సీఎం సహాయనిధి చెక్కును కూటమి నేతలు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడి బెంగళూరు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందాడు. తను నిరుపేద కావడంతో వైద్యం సహాయం కోసం సీఎం సహాయ నిధికి అర్జీ పెట్టుకున్నాడు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు రెండు లక్షల ఎనిమిది వేల రూపాయల చెక్కును అందజేశారు. ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వంలో పేదల వైద్య ఖర్చులకు లక్షల రూపాయలను అందించిన ఘనత సీఎం చంద్రబాబుకి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద రెడ్డి, నేతలు మునిరెడ్డి, గంట్ల రెడ్డి, పెరుమాళ్, రవి రెడ్డి, నవీన్, సతీష్, చంద్రశేఖర్ రెడ్డి, ఆదిల్, గిరి, ఆనందప్ప, చంద్రబాబు రెడ్డి ,మోహన్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## మల్టీ స్పెషలిటీ ఆసుపత్రి ప్రారంభం

**అనంతపురం రూరల్, అక్టోబర్ 26:**
అనంతపురం జిల్లా కేంద్రంలో అధునాతన శస్త్ర చికిత్సల పరికరాలతో నిర్మించిన మల్టీ స్పెషలిటీ ఆసుపత్రి సిమ్స్( సాయి ఇన్సిట్యూట్ అఫ్ మెడికల్ సైన్సెస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పాల్గొన్నారు. నూతన ఆసుపత్రి, పలు ల్యాబ్ లను రిబ్బన్ కత్తిరించి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ప్రారంభించారు.
జిల్లాలో చాలా వరకు పేద ప్రజలు వైద్యం కోసం ఇతర రాష్ట్రాలకు వెళుతున్నారని అనంతపురం పట్టణంలోనే మెరుగైన, నాణ్యమైన వైద్యం అందుబాటులోకి వచ్చిందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు.

# ఉర్దూ ఉపాధ్యాయుడికి జాతీయ అవార్డు

### అభినందించిన సహచర ఉపాధ్యాయులు, ప్రముఖులు..

**మదనపల్లె, అక్టోబరు 26 :**
అన్నమయ్య జిల్లా మదనపల్లి నియోజకవర్గం నిమ్మనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న టి.అబ్దుల్ నాదిర్షా వలి.. జాతీయ ఉర్దూ ఉపాధ్యాయుడు అవార్డు అందుకున్నారు. ఉర్దూ క్వామీ ఉర్దూ శిక్షక్ కర్మచారి సంఘ్ నేతృత్వంలో విద్యారంగంలో విశేష కృషి చేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి ఈ పురస్కారానికి దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి వంద మంది ఉపాధ్యాయులను ఎంపిక చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మదనపల్లె నుండి అబ్దుల్ నాదిర్షా వలి ఈ అవార్డుకు ఎంపికయ్యారు. ఆదివారం డిల్లీలోని గాలిబ్ అకాడమీలో జరిగిన 'ది నేషనల్ ఉర్దూ టీచర్ అవార్డు' పురస్కారాల ప్రధానోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన చౌదరి వాసిల్అలీగుర్జర్ చేతుల మీదుగా ఈ అవార్డును ఆయన అందుకున్నారు. ఈ అవార్డుతో పాటు అత్యుత్తమ సేవలు అందించినందుకు బంగారు పతకం, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ నాదిర్షా వలి మాట్లాడుతూ జాతీయఅవార్డును అందుకోవడం గర్వంగా ఉందన్నారు. వృత్తిపట్ల అంకితభావం, నిబద్ధతతో పని చేసినందుకు తనకు ఈ అవార్డు లభించిందని ఆయన పేర్కొన్నారు. ఏ రంగంలో అయినా నిజాయితీగా పనిచేస్తే అవార్డులు


ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయుడుగా జాతీయ అవార్డు అందుకుంటున్న నాదిర్షావలీ

వాటంతట అవే వరిస్తాయన్నారు. తాను ఈ అవార్డు అందుకోవడం వెనుక సహచర ఉపాధ్యాయులు, స్నేహితులు, శ్రేయోభిలాషుల సహకారం ఎంతో ఉందన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో తనను అన్నివిధాల ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా జాతీయ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న అబ్దుల్ నాదిర్షా వలికి పలువురు ఉపాధ్యాయులు, పట్టణ ప్రముఖులు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు.

## అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్‌సీపీ ఐటీ వింగ్ అధ్యక్షులుగా వెంకట శివారెడ్డి

**బి.కొత్తకోట, అక్టోబర్ 26:**
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఐటీవింగ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులుగా తంబళ్లపల్లి నియోజకవర్గం బి.కొత్తకోట మండలం బీరంగి పంచాయతీ మొరవపల్లికి చెందిన కారంగి వెంకటశివారెడ్డిని నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచీ రెండురోజుల కితం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వెంకటశివారెడ్డి మాట్లాడుతూ తనకు నమ్మకంతో బాధ్యతగల పదవి ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి, మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్‌రెడ్డి, తంబళ్లపల్లి ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డిలకు వీర విధేయుడుగా ఉంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అలాగే తనకు పదవి రావడానికి సహకరించిన అన్నమయ్య జిల్లాలోని వైసీపీ నాయకులకు, బి.కొత్తకోట


జగన్‌తో వైసీపీ ఐటీవింగ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు వెంకటశివారెడ్డి

మండలంలోని వైఎస్ఆర్సిపి నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేసారు. తాను ఎంతగానో అభిమానించే పార్టీ అధినాయకులు జగనన్న నాయకత్వం, అలాగే పెద్దిరెడ్డి కుటుంబం నాయకత్వంలో కీలకంగా పనిచేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తూ బాధ్యతగా పనిచేస్తానని తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను జిల్లాలోని అన్నివిభాగాల అధ్యక్షులు అన్ని స్థాయిలలోనే కమిటీ సభ్యులతో కలిసి సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. హైదరాబాదు, బెంగళూరులోని వివిధ నగరాల్లో పనిచేస్తున్న అన్నమయ్య జిల్లాలోని ఐటి నిపుణులను సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి తనవంతుగా శక్తివంచన లేకుండా అంకితభావంతో కృషి చేస్తానని తెలిపారు. వైఎస్సార్ స్ఫూర్తిని ఆశయాలను అనుసరిస్తూ ముందుకెళ్తామన్నారు.

# మెడికల్ కళాశాలను ప్రైవేటుపరం చేయవద్దు

### రాష్ట్ర వైకాపా బీసీ సెల్ అధ్యక్షులు హాలకూరు కాంతరాజ్ ..

**అమరాపురం, అక్టోబర్ 26:**
ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలను ప్రైవేటుపరం చేయడానికి ప్రయత్నం చేస్తుందని అది మానుకోవాలని మండలంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం రాష్ట్ర వైసీపీ బీసీ సెల్ అధ్యక్షులు హాలకూరు కాంతరాజ్ మరియు వైకాపా ముఖ్య నాయకులు 11 గ్రామపంచాయతీ కేంద్రాలలో మెడికల్ కళాశాలను ప్రవేట్ పరం


కోటి సంతకాల సేకరణలో పాల్గొన్న వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు


రాష్ట్ర వైకాపా బీసీ సెల్ అధ్యక్షులు హల్కూర్ కాంతరాజ్, వైకాపా నాయకులు

చేయకుండా ప్రభుత్వమే నడపాలని కోటి సంతకాల సేకరణ ను ప్రజల నుంచి స్వీకరిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తమడేపల్లి సర్పంచ్ సదానంద గౌడ్ మండలంలోని వైయస్సార్ పార్టీ సీరియల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విగ్రహావిష్కరణ విజయవంతం చేద్దాం

### రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మి నారాయణ ..

**రొళ్ల, అక్టోబర్ 26 :**
మడకశిర పట్టణ పరిధిలో ని బేగార్లపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 18 మంది శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు హాజరవుతున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మినారాయణ పిలుపునిచ్చారు. మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజుగారు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు మెళ వాయి,



గోవిందపురం, గంగులవాయి పాళ్యం కదిరేపల్లి గ్రామ పంచాయతీలలో ఆంధ్రప్రదేశ్ కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ వివిధ గ్రామాల పరిధిలో సన్నాహక సమావేశాలు నిర్వహించి ఈ కార్యక్రమంలో అత్యధికంగా ప్రజల్ని భాగస్వామ్యం చేసే విధంగా నాయకులకు, కార్యకర్తలకు దిశ, నిర్దేశం చేశారు.

## శుభ కార్యాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి

**అమరాపురం అక్టోబర్ 26.**
అమరాపురం మండలం దేవగానపల్లి గ్రామంలో నాగేగౌడ కుమారుదు వివాహం లింగదాహల్లి శ్రీ వాసవి కల్యాణమండపం లో జరిగింది, ఈ వివాహ వేడుకల్లో. ఈ వివాహ వేడుకల్లో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొని నవ వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు దేవగానపల్లి కృష్ణమూర్తి, వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ దాదా పీర్, నాగోనపల్లి మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.


నవ వధూవరులను ఆశీర్వదించిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి నాయకులు కార్యకర్తలు

## ప్రైవేటు ఆసుపత్రులు సేవా దృక్పథంతో ఉండాలి

*ఎమ్మెల్యే పరిటాల సునీత..*

**అనంతపురం రూరల్, అక్టోబర్ 26.**
ప్రైవేటు ఆసుపత్రుల వారు కేవలం వ్యాపార దృక్పథంతో మాత్రమే కాకుండా సేవాభావం కూడా ఉండాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కోరారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని సిండికేట్ నగర్ లో నూతనంగా నిర్మించిన సిమ్స్ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో ఆమె పాల్గొన్నారు. సహచర ఎమ్మెల్యేలు ఇతర ప్రముఖులతో కలిసి ఆసుపత్రిని ప్రారంభించారు. ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలను, ల్యాబ్ లు, ఆపరేషన్ థియేటర్లను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

## స్నేహితురాలి నూతన గృహ ప్రవేశంలో కలుకున్న పూర్వ విద్యార్థినులు

**పెద్దకడబూరు, అక్టోబర్ 26 :**
ఆదోని పట్టణంలోని బీఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయంలో 2006 సంవత్సరం టెన్త్ క్లాస్ బ్యాచ్ విద్యార్థినీ శాంతి, వీరేష్ దంపతులు పెద్దకడబూరు గ్రామంలో నూతన గృహ ప్రవేశానికి టెన్త్ బ్యాచ్ విద్యార్థినీలు ఆదివారం హాజరయ్యారు. 18 సంవత్సరముల తర్వాత టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థినీలు కలుసుకున్నారు. పూర్వ విద్యార్థినీలు నయోమి, ప్రతిభ, చిన్న లక్ష్మి, అనురాధ, శాంతి, గాయత్రి, రంగమ్మ, వరలక్ష్మి, లక్ష్మీదేవి, అనంతలక్ష్మి, లలిత హాజరై గృహ ప్రవేశంలో సంబరాలు చేసుకున్నారు. పూర్వ విద్యార్థినీలందరూ ఇలా కలుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు.


సందడి చేసిన పూర్వ విద్యార్థినులు


స్నేహితురాలి నూతన గృహ ప్రవేశానికి హాజరైన పూర్వ విద్యార్థినులు

## కార్తీకమాస లక్ష దీపోత్సవం

**వేమిరెడ్డి దంపతులు..**

**నెల్లూరు, అక్టోబర్ 26:**
విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా వైభవోపేతంగా జరిగే కార్తీక మాస లక్ష దీపోత్సవ కార్యక్రమానికి అంకురార్పణ కార్యక్రమం ఘనంగా జరిగింది. నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దంపతుల చేతుల మీదుగా ఆదివారం ఉదయం వి ఆర్ సి మైదానంలో గుంజ ప్రతిష్టాపన, బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా భూమి పూజ చేసిన విపిఆర్ దంపతులు.. అనంతరం గుంజును ప్రతిష్టించి కార్యక్రమానికి అంకురార్పణ చేశారు. అనంతరం కార్తీక మాస లక్ష దీపోత్సవ కార్యక్రమానికి సంబంధించి బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ఏడాది వి ఆర్ సి మైదానంలో నవంబర్ 6, 7, 8 తేదీల్లో కార్తీకమాస లక్ష దీపోత్సవ కార్యక్రమం నిర్వహించనునట్లు తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాలుగా వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తుండడం ఆనందంగా ఉందన్నారు. ఈ ఏడాది పదో సంవత్సరం పూర్తి చేసుకుంటున్నట్లు వెల్లడించారు. కార్తీక మాసం అంటేనే హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన మాసమని, శివుడికి, మహావిష్ణువుకు అత్యంత ఇష్ట మన్నారు. కార్తీక మాసం ఫలాలను ప్రజలందరికీ చేర్చాలనే మంచి ఉద్దేశంతో లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని చెప్పారు. జిల్లా ప్రజలు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. 6వ తేదీ ఉదయం గణపతి పూజతో కార్యక్రమం ప్రారంభమవుతుందని, అదే రోజు సాయంత్రం ఆధ్యాత్మిక వేత్త చాగంటి కోటేశ్వరరావు ప్రవచనం ఉంటుందన్నారు. 2 వ రోజు సచ్చిదానంద సరస్వతి మాహా స్వామి వారి అనుగ్రహ భాషణం, 3 వ రోజు శ్రీ రామానంద భారతి స్వాముల వారి అనుగ్రహ భాషణంతో పాటు శివపార్వతుల కళ్యాణ మహోత్సవంతో కార్యక్రమం ముగుస్తుందని చెప్పారు.కార్తీక మాస లక్ష దీపోత్సవంలో ఏటా ఒక శివాలయము, ఒక మహావిష్ణువు ఆలయ నమూనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ ఏడాది ద్వారకాలో వెలసిన నాగేశ్వర జ్యోతిర్లింగ ఆలయ నమూనాను,అలాగే పండరీనాథ్ ఆలయ నమూనాను ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. భక్తులు ఒక ఆధ్యాత్మిక సంతృప్తితో ఇక్కడ కార్తీక దీపాలు వెలిగించి స్వామివార్లను దర్శనం చేసుకుని వెళ్లాలన్నదే తమ ఆకాంక్ష అని, భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భగవంతుడి ఆశీస్సులు అందుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్తీకమాస లక్ష దీపోత్సవ నిర్వాహకులు భాస్కర్ శర్మ, ప్రభాకర్ రావు, సునీల్ కుమార్,విజయ సారధి, టిడిపి నాయకులు వంశీ కృష్ణారెడ్డి, కేతంరెడ్డి వినోద్ రెడ్డి, ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్, గుడి హరి రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలు విడుదల చేస్తున్న వేమిరెడ్డి దంపతులు

## ప్రజా హామీలు గాలికొదిలిన కూటమి ప్రభుత్వం

**మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి..**

**పాతపట్నం, అక్టోబర్ 26:**
రాష్ట్ర ప్రజల ఆత్మవిశ్వాసాన్ని, పేదల ఆశలను కూటమి ప్రభుత్వం మోసం చేసిందని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఒకటంటే ఒకటి కూడా అమలు చేయకుండా, అధికారంలోకి వచ్చాక ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.మహిళా సాధికారతకు ఎటువంటి చర్యలు చేపట్టకుండా, మహిళల సంక్షేమం, భద్రతలను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం విచారకరమని తెలిపారు. "మహిళల రక్షణకు ఈ ప్రభుత్వం శూన్యంగా మారింది. ప్రజా సంక్షేమం దిశగా ఒక్క అడుగూ వేయలేదు" అని మండిపడ్డారు.పేద విద్యార్థులకు అందాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విపరీతంగా పెరిగిపోయాయని, దాని వల్ల వేలాది పేద విద్యార్థుల భవిష్యత్తు ఆగమ్యగోచరంగా మారిందని ఆమె విమర్శించారు. రైతులకు హామీ ఇచ్చిన పంటలకు గిట్టుబాటు ధరలు, రుణమాఫీలు కేవలం మాటల్లోనే మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు."పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం ఈ ప్రభుత్వానికి ప్రాధాన్యం కాదు. వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ఎటువంటి ప్రణాళికలు లేవు. పేదలకు అందాల్సిన వైద్యం కూడా పూర్తిగా శూన్యమైంది" అని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు.ఆరోగ్యశ్రీ పథకాన్ని బలహీనపరచడం వల్ల కార్పొరేట్ ఆసుపత్రుల్లో పేదలకు చికిత్స అందడం లేదని, నెట్‌వర్క్ ఆసుపత్రులకు బకాయిలు చెల్లించకపోవడం దురదృష్టకరమని తెలిపారు. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ అనే లక్ష్యంతో ప్రారంభించిన ప్రాజెక్టులను ఈ ప్రభుత్వం పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్‌షిప్ పేరుతో ప్రైవేటుపరుస్తోందని, దీని ప్రభావం పేద,మధ్యతరగతి కుటుంబాల పై పడుతుందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రైవేట్. వ్యక్తులకు ప్రభుత్వ రంగ సంస్థలను అప్ప చెప్పి "పేదల భవిష్యత్తును నాశనం చేస్తూ అంధకారంలోకి నెట్టేసే ఈ ప్రభుత్వం, ప్రజల విశ్వాసానికి ద్రోహం చేసింది" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు




## నాణ్యమైన మద్యం నిర్ధారణకు ఏపీ సురక్ష యాప్

**పెద్దకడబూరు, అక్టోబర్ 26 :**
నాణ్యమైన మద్యం నిర్ధారణకు ఏపీ సురక్ష యాప్ ఉపయోగించాలని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం పెద్దకడబూరు గ్రామంలోని లక్కీ వైన్స్, తుంగభద్ర వైన్స్ వద్ద కోసిగి ఎక్సైజ్ సీఐ భార్గవ్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్సై కార్తీక్ ఆధ్వర్యంలో ఏపీ సురక్ష యాప్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన మద్యం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మద్యం దుకాణాలు మద్యం బాటిళ్లను ఏపీ సురక్ష యాప్ లో స్కాన్ చేసి వినియోగదారులకు విక్రయించాలన్నారు. అలాగే వినియోగదారులు సైతం తమ మొబైల్ లో ఏపీ సురక్ష యాప్ డౌన్ లోడ్ చేసుకుని క్యూఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేసి మద్యం ఒరిజినలా లేదా నకిలీదా అని తెలుసుకోవచ్చునని పేర్కొన్నారు. అలాగే క్యూఆర్ కోడ్ తో మద్యం బాటిల్ ను స్కాన్ చేస్తే దాని బ్రాండ్, ఎమ్మార్పీ ధర, దుకాణ యజమాని వివరాలు తెలుస్తాయన్నారు. ఏపీలో మద్యం దుకాణాలల్లో నకిలీ మద్యం విక్రయాలకు అవకాశం లేదన్నారు. వైసీపీ తన ఉనికి కోసమే నకిలీ మద్యం విక్రయాలు జరుగుతాయని దుష్ప్రచారం చేస్తుందని విమర్శించారు. ప్రతి విషయాన్ని రాజకీయం చేయడం వైసీపీ నేతలకు అలవాటుగా మారిందన్నారు. గత ఎన్నికల్లో వైసీపీకి ఏపీ ప్రజలు గట్టి బుద్ధి చెప్పినా వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిలో మార్పు లేదన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ మీ సేవ ఆంజనేయులు, సొసైటీ డైరెక్టర్ గోనుమాను నరసన్న, కోసిగి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కలుగొట్ల లక్ష్మన్న, బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, బూత్ కమిటీ కన్వీనర్ తలారి అంజీ, నాయకులు బొగ్గుల నరసన్న, గుమ్మల ఆశన్న తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి


ఏపీ సురక్ష యాప్ వైన్ షాప్ దుకాణదారులకు కరపత్రాలను అందజేస్తున్న ఎక్సైజ్ ఎస్సై కార్తీక్

## అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి

**తుఫాను నేపథ్యంలో రెవెన్యూ డివిజన్ల వారీగా కంట్రోల్ రూమ్ నెంబర్లు ఏర్పాటు..**
**-మత్స్యకారులు వేటకు వెళ్లరాదు..**
**-జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా..**

**నెల్లూరు, అక్టోబర్ 26:**
బంగాళాఖాతంలో ఏర్పడిన 'మోంతా' తుఫాను నేపథ్యంలో జిల్లాలోని రెవెన్యూ డివిజన్ల వారీగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూంతో పాటు కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం, నెల్లూరు, కావలి, ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయాల్లో 24 గంటలు పని చేసేలా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని.. భారీవర్షాలకు సంబంధించి ఏదైనా సమాచారాన్ని ఆయా రెవెన్యూ డివిజన్ల కంట్రోల్ రూమ్ నెంబర్లకు కాల్ చేసి తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టరు కార్యాలయంతో పాటు అన్ని రెవెన్యూ డివిజన్ల వారీగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్లు

జిల్లా కలెక్టరేట్ కంట్రోలు రూం నెంబర్లు :
0861 2331261, 7995576699
కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం, : 7601002776
ఆర్డీవో కార్యాలయం, నెల్లూరు : 9849904061
ఆర్డీవో కార్యాలయం, ఆత్మకూరు : 9100948215
ఆర్డీవో కార్యాలయం, కావలి : 7702267559

ఈ సందర్భంగా అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. నదులు, వంకలు పరివాహ ప్రాంతాలు, అన్ని లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏదైనా అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే పైన తెలిపిన కంట్రోల్ రూమ్ నంబర్లకు వెంటనే ఫోన్ చేయాలని ఆ ప్రకటనలో కలెక్టర్ తెలిపారు.

## పెట్రోల్ అండ్ డీజల్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్స్ నూతన కార్యవర్గం

**పాతపట్నం, అక్టోబర్ 26:**
శ్రీకాకుళం జిల్లా పాతపట్నం లో స్థానిక బిహెచ్పి కళ్యాణ మండపం లో శ్రీ సాయి దుర్గా పెట్రోల్ అండ్ డీజల్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్స్ (161/2011)న ఏవన్ గ్యారేజ్ రవణ ఆధ్వర్యంలో స్థాపించారు. అతని బాధ్యతలను ఎస్పీ సత్యన్నారాయణ కు అప్పగించడంతో నూతన కార్యవర్గం ఏర్పడింది. ఈ కార్యక్రమంనకు ఆంధ్రప్రదేశ్ మెకానిక్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోటిపల్లి మోహనరావు ముఖ్య అతిధిగా పాల్గొని కొత్తగా ఏర్పాటైన సంఘం సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సంఘంలో అధ్యక్షునిగా ఎస్. పి సత్యన్నారాయణ, ఉపాధ్యక్షునిగా పొట్నూరు రాము, ప్రధాన కార్యదర్శిగా దాసరి సోమేశ్, కోసాధికారిగా ముక్కాల ఢిల్లీ, గౌరవ అధ్యక్షునిగా ముత్యాల రవణతో పాటు నూతన కార్యవర్గం సభ్యులచే ప్రమాణస్వీకారం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు అప్పగించిన బాధ్యతలు శిరసా వహించి భాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తామని, అలాగే యూనియన్ బలోపేతానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమానికి వివిధ ఇంజన్ ఆయిల్ డిస్ట్రిబ్యూటర్లు, స్థానిక ఆటోమొబైల్ స్పేర్స్ యజమానులు పాల్గున్నారు.ఈ కార్యక్రమానికి జిల్లానలుమూలల నుండి శ్రీకాకుళం, ఆమదాలవలస,నరసన్నపేట, ఎల్ ఎన్ పేట, హిరమండలం, కొత్తూరు, చాపర,మెలియాపుట్టి, పాతపట్నం వివిధ మండలాలనుండి యూనియన్ అధ్యక్షులు, మెకానిక్స్ మాత్రమే కాకుండా ప్రక్క రాష్ట్రం ఒడిస్సా నుండి మెకానిక్స్ 200 మందికి పైగా పాల్గున్నారు. అనంతరం సీనియర్ మెకానిక్స్ లకు సన్మానం చేసి సత్కరించారు.


ఎన్నికైన శ్రీ సాయి దుర్గా పెట్రోల్ అండ్ డీజల్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు

## వైకాపా రచ్చబండకు విశేష స్పందన

**పాతపట్నం, అక్టోబర్ 26:**
రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రచ్చబండ కార్యక్రమం పాతపట్నం మండలంలో ప్రజా చైతన్య జ్వాలల్ని రగిలిస్తోంది. ఆదివారం మండలంలోని తెంబూరు, సరియాపల్లి, లక్ష్మీపురం గ్రామపంచాయతీలలో నిర్వహించిన రచ్చబండకు స్థానిక ప్రజలు, మహిళలు, యువత, కార్యకర్తలు భారీగా హాజరై మద్దతు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆదేశాల మేరకు మండల వైసీపీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా సంతకాల సేకరణ చేపట్టి, ప్రజా అభిప్రాయం సమీకరించారు.ఈ సందర్భంగా ప్రదీప్ మాట్లాడుతూ "ప్రజల ఆరోగ్యం, విద్య, సంక్షేమం కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజలతో కలిసి పోరాడుతుంది. మెడికల్ విద్యను ప్రైవేట్ చేతుల్లోకి ఇవ్వాలనే ప్రయత్నాన్ని ప్రజలు తిరస్కరిస్తున్నారు. ఇది ప్రజల గళం, ప్రజల సమరం" అన్నారు.కార్యక్రమంలో ఆర్టీఐ నియోజకవర్గ అధ్యక్షులు ఏనుగుతల సూర్యం, కల్చరల్ చైర్మన్ పడ్డ నేతాజీ, మండల పార్టీ ఉపాధ్యక్షులు గోకవలస రాము, పనుకు మోహన్ రావు, తెంబూరు సర్పంచ్ బెనియ వెంకటరమణ, రోణంకి అన్నారావు, ఎర్ర ఈశ్వరరావు, లింగాల ఫల్గుణరావు, పడాల రంజిత్, సిహెచ్ త్రినాధరావు, మొదలవలస రామ్మోహన్, వదలవలస హేమ, జోగారావు తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న వైకాపా నేతలు



ర్యాలీ నిర్వహిస్తున్న వైకాపా నేతలు

## కేజీబీవీ సిబ్బంది వేధింపుల నుండి రక్షించండి

**స్కావెంజర్ లక్ష్మి ..**

**కౌతాళం, అక్టోబర్ 26:**
కేజీబీవీ సిబ్బంది వేధింపుల నుండి రక్షించాలని హాస్టల్ స్కావెంజర్గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మి కోరారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ మండల కేంద్రంలోని కస్తూరిబా హాస్టల్ స్కావెంజర్గా విధులు నిర్వహిస్తున్న తనను పాఠశాలలో పనిచేస్తున్న ఎస్ఓ పుష్పలత, పిటి లక్ష్మి, వంటవాళ్లు అన్నమ్మ ,అంజినమ్మ, నరసమ్మ వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. పిటి లక్ష్మి వదినకు స్కావెంజర్ పోస్టు రాకపోవడంతో తనను వేధింపులకు గురిచేసి ఇక్కడ నుండి తొలగించే కుట్ర చేస్తున్నారన్నారు. ఎంత బాగా పనిచేసినా చీవాట్లు పెడుతున్నారని, దళితరాలైనందుకు తనను చిన్న చూపు చూస్తున్నారని వాపోయారు. ఈ వేధింపులను సంవత్సరం నుండి భరిస్తున్నానని మండల విద్యాధికారిని శోభారాణికి దృష్టికి తీసుకెళ్లామన్నారు. విద్యాధికారిని కస్తూర్బా హాస్టల్ కి వచ్చి అందరికీ కౌన్సిలింగ్ ఇచ్చారన్నారు. ఎంఈఓ వచ్చిన మరుసటి రోజు నుండి మరింత ఎక్కువగా వేధింపులకు గురి చేయడం మొదలుపెటారన్నారు. వీరి అవినీతికి సంబంధించిన విషయాలు వెలుగు చూస్తాయనే భయంతో తనను తప్పించే ప్రయత్నాలు కొనసాగుతున్నారన్నారు. ఇప్పటికైనా వేధింపుల నుండి రక్షించి న్యాయం చేయాలని కోరారు.



## సముద్ర తీర ప్రాంతంలో అధికారులు అప్రమత్తం

**నెల్లూరు, అక్టోబర్ 26:**
మొంథా తుఫాన్ ముప్పు ఉండడంతో సముద్ర తీర ప్రాంతాలలో అధికారులు అప్రమత్తమయ్యారు. తుఫాను ప్రభావంతో సముద్రంలో పెద్ద ఎత్తున అలలు ఎగిసిపడుతున్నాయి. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు..నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం మైపాడు బీచ్ ను తాత్కాలికంగా మూసివేశారు.ఈనెల 29వ తేదీ వరకు పర్యాటకులను అనుమతించేది లేదన్నారు.. అధికారులు బార్కెట్లు ఏర్పాటు చేసి పర్యాటకులను వెనక్కు పంపుతున్నారు. ఈ విషయం తెలియక మైపాడు బీచ్ వద్దకు వచ్చిన పర్యటకులు నిరాశతో వెనుతిరిగి వెళ్తున్నారు. అవసరమైతే తప్ప బయటకి రావద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు.




## విపత్తు వేళ అప్రమత్తంగా ఉండండి

**బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు..**

**పాతపట్నం, అక్టోబర్ 26:**
ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీవ్ర తుఫానుగా మారి, అక్టోబర్ 28వ తేదీ సాయంత్రం లేదా రాత్రికి కాకినాడ వద్ద తీరం దాటే అవకాశం ఉన్న నేపథ్యంలో, శ్రీకాకుళం జిల్లా ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ యంత్రాంగం మరియు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ సూచనలను తప్పక పాటించాలని, ముఖ్యంగా అక్టోబర్ 29 వ తేదీ బుధవారం వరకు మత్స్యకారులు ఎవరూ సముద్రంలోకి వేటకు వెళ్లకూడదని, అలాగే రైతు సోదరులు వరి కోతలు నిలిపివేసి, కోసిన పంటను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆయన కోరారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత శిబిరాలకు తరలివెళ్లాలని, ఈ విపత్కర సమయంలో బీజేపీ కార్యకర్తలు, నాయకులు ప్రజలకు అండగా ఉండి, ప్రభుత్వ చర్యలకు సహకరించాలని సిరిపురం తేజేశ్వరరావు ఆదేశించారు.



## రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌ను కలిసిన ఎమ్మెల్యే ఎంజీఆర్

**పాతపట్నం, అక్టోబర్ 26:**
పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు (ఎంజీఆర్) ఢిల్లీ పర్యటనలో భాగంగా భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ని న్యూ ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ భేటీలో ఎంజీఆర్ నియోజకవర్గ అభివృద్ధి, సరిహద్దు ప్రాంతాల మౌలిక వసతుల పురోగతిపై విస్తృతంగా చర్చించారు. ప్రాంత ప్రజల అవసరాలు, అభివృద్ధి ప్రణాళికలను మంత్రి కి వివరించి, కేంద్ర నిధులు మరింతగా కేటాయించాలంటూ విజ్ఞప్తి చేశారు.రాజ్‌నాథ్ సింగ్ ఎంజీఆర్ ప్రజాప్రేమ, అభివృద్ధి దృక్పథాన్ని ప్రశంసిస్తూ పాతపట్నం అభివృద్ధికి అవసరమైన సహాయం అందించేందుకు సానుకూలంగా హామీ ఇచ్చారు.


కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌తో మాట్లాడుతున్న శాసనసభ్యులు మామిడి గోవిందరావు



# నా నీడ పోయింది

'నా నీడ పోయింది' అంటూ 'నెపోలియన్' చిత్రాన్ని తెరకెక్కించారు దర్శక, నటుడు ఆనంద్ రవి. కొన్నాళ్ల క్రితం చేసిన ఈ ప్రచారం ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఇప్పుడు.. గేదె దెయ్యం కాన్సెప్టుతో కొత్త సినిమాకు శ్రీకారం చుట్టారు. దీనికి సంబంధించిన ప్రచారం షురూ చేశారు. ఈ మేరకు ఆదివారం ఈ సినిమా టైటిల్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ చిత్రానికి 'నెపోలియన్ రిటర్న్స్' ఖరారు చేశారు. ఇందులో ఆనంద్ రవితోపాటు దివి, ఆటో రామ్‌ప్రసాద్ తదితరులు నటిసు_న్నారు. ఈ గ్లింప్స్‌ను మీరు చూసేయండి.....................




# మాస్ జాతరకు బాహుబలి అడ్డు



రవితేజ, శ్రీలీల హీరో హీరోయిన్లుగా నటిస్తున్న తాజా చిత్రం 'మాస్ జాతర'. మాస్ రాజా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమా ఇది. ఎందుకంటే రవితేజ సరైన హిట్టు కొట్టి చాలా కాలమైంది. అందులోనూ ఈ మూవీ ఇప్పటికే అనేక రిలీజ్ డేట్లు మార్చుకున్నారు. లాస్ట్ ఇయర్ సంక్రాంతికి అనుకున్న సినిమా.. ఎట్టకేలకు అక్టోబర్ 31వ తేదీని లాక్ చేసుకుంది. మరో ఐదు రోజుల్లో రిలీజ్ పెట్టుకొని, నాలుగు రోజుల ముందు ట్రైలర్ లాంచ్ చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఇంతలోనే ఈ సినిమా మరోసారి వాయిదా పడనుందనే న్యూస్ వైరల్ అవుతోంది.'మాస్ జాతర' సినిమాని సోలోగా రిలీజ్ చేయాలని అన్నీ ఆలోచించుకొని అక్టోబర్ 31న తీసుకురావాలని నిర్మాతలు నిర్ణయించుకున్నారు. అయితే ఈసారి 'బాహుబలి: ది ఎపిక్' రూపంలో గట్టి పోటీ ఎదురయ్యే పరిస్థితి వచ్చింది. బాహుబలి రెండు భాగాలను కలిపి ఒకే సినిమాగా అదే రోజున రిలీజ్ చేస్తున్నారు దర్శకధీరుడు ఎస్ ఎస్ రాజమౌళి. ఇప్పటికే కొన్ని ఏరియాలలో అడ్వాన్స్ బుకింగ్స్ కూడా ఓపెన్ చేస్తే, హాట్ కేకుల్లా టికెట్లు అమ్ముడవుతున్నాయి. ఈ నేపథ్యంలో రవితేజ చిత్రాన్ని ఒక రోజు ఆలస్యంగా థియేటర్లలోకి తీసుకురావాలనే ఆలోచన చేస్తున్నారని సమాచారం.

# ఉస్తాద్ భగత్‌సింగ్ త్వరలో

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఈ ఏడాదిలో రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. వాటిల్లో 'హరి హర వీరమల్లు' చిత్రం భారీ డిజాస్టర్ గా మారడంతో ఫ్యాన్స్ బాగా డిజప్పాయింట్ అయ్యారు. అయితే ఓజీ సినిమా వారి ఆకలి తీర్చింది. బాక్సాఫీస్ దగ్గర రూ.300 కోట్ల క్లబ్ లో చేరడంతో అందరూ ఫుల్ ఖుషీగా ఉన్నారు. ఇక మిగిలింది ' ఉస్తాద్ భగత్ సింగ్ ' ఒక్కటే. హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ రిలీజుకు సంబంధించి ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

పవన్ కళ్యాణ్, హరీష్ శంకర్ కాంబినేషన్ లో గతంలో 'గబ్బర్ సింగ్' వంటి బ్లాక్ బస్టర్ సినిమా వచ్చింది. దాదాపు 13 ఏళ్ల తర్వాత వీరిద్దరి కలయికలో రాబోతున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే పవన్ పాత్రకు సంబంధించిన షూటింగ్ కంప్లీట్ అయినట్లు కొద్ది రోజుల క్రితం చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. దీంతో వీలైనంత త్వరగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తుందని అంతా భావించారు. కానీ ఇప్పుడప్పుడే సినిమా థియేటర్లలోకి వచ్చేలా కనిపించడం లేదు. దీనికి కారణం షూటింగ్ ఇంకా పెండింగ్ ఉండటమే.



# వందకోట్ల కలెక్షన్లు రాబట్టిన డ్యూడ్

"డ్యూడ్' సినిమా రూ.100 కోట్లు వసూళ్లు దాటేసింది. నేను నటించిన 'లవ్ టుడే, డ్రాగన్' చిత్రాలను తెలుగు ప్రేక్షకులు ఎంత ఆదరించారో... 'డ్యూడ్'కి అంతకంటే ఎక్కువ ఆదరణ అందించారు. మీరు లేకపోతే ఇది సాధ్యమయ్యేది కాదు. నన్ను ఇంతలా ప్రోత్సహిస్తున్న తెలుగు ప్రేక్షకులకు కృతజ్ఞతలు" అని ప్రదీప్ 3.ఆయన హీరోగా మమితా బైజు హీరోయిన్గా నటించిన చిత్రం 'డ్యూడ్'. శరత్కుమార్ కీలక పాత్ర పోషించారు. కీర్తీశ్వరన్ దర్శకత్వంలో నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 17న విడుదలైంది. హైదరాబాద్లో నిర్వహించిన 'డ్యూడ్ బ్లాక్ బస్టర్ 100 కోట్ల జర్నీ' ఈవెంట్లో వై. రవిశంకర్ మాట్లాడుతూ– "డ్యూడ్' విజయం చాలా ఆనందాన్నిచ్చింది. మా సినిమాకి అన్ని భాషల్లో అద్భుతమైన స్పందన వచ్చింది. మా సంస్థలో దర్శకులుగా పరిచయమైన భరత్ కమ్మ, నితీష్ రానా, బుచ్చిబాబు పెద్ద దర్శకులు అయ్యారు. ఈ జాబితాలో కీర్తీశ్వరన్ ఉండటం ఆనందంగా ఉంది" అని తెలిపారు."మా సినిమాని ఇంత గొప్పగా ఆదరించిన తెలుగు ప్రేక్షకులకి కృతజ్ఞతలు" అని కీర్తీశ్వరన్ అన్నారు. నిర్మాత ఎస్కేఎన్, మైత్రీ డిస్ట్రిబ్యూటర్ శశిధర్ రెడ్డి, రచయిత కృష్ణ మాట్లాడారు.



Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.